APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | ఆదివారం | 28 జూన్ 2026 | సంపుటి : 17 | సంచిక : 287 | పేజీలు : 12 | వెల : 5/-



**నేడు పల్స్ పోలియో** 2 లో..



## సీషెల్స్ చేరుకున్న ప్రధాని మోడీ

**ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు**

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

భారత ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్ వెళ్లారు. శనివారం సాయంత్రం సీషెల్స్ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. అక్కడ ఆయనకు ఘన స్వాగతం లభించింది. ప్రవాస భారతీయులు.. భారతీయ సంప్రదాయ నృత్యాలతో ఆయనకు స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టులోని జనం మోదీ, మోదీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీషెల్స్ ఎయిర్‌పోర్టులో తనకు లభించిన ఘన స్వాగతంపై ప్రధాని మోదీ ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. పోస్టులో.. 'అద్భుతమైన సాంస్కృతిక అనుబంధం. సీషెల్స్ ఎయిర్‌పోర్టులో లభించిన స్వాగతంలో

మిగతా 2వ పేజీలో..

## వచ్చే ఏడాది భారత్‌కు ట్రంప్

- ధృవీకరించిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో
- భారత్ -యూఎస్ బంధం బలోపేతమంటూ కితాబు

**వాషింగ్టన్, నీలగిరివార్త డెస్క్:**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది ఆరంభంలో భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉందని అగ్రరాజ్య విదేశాంగ మంత్రి మార్కో రుబియో వెల్లడించారు. ట్రంప్ భారత్ పర్యటన కోసం ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించామని, ఈ ఏడాది చివర్లో తాను భారత్‌కు వచ్చి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షిస్తానని తెలిపారు. భారత్–అమెరికా మధ్య సంబంధాలు అద్భుతమంటూ కొనియాడారు. అధ్యక్షుడి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు ఖరారు చేయడానికి ఈ ఏడాది ముగిసేలోపే తాను భారత్‌కు వెళ్తానని పేర్కొన్నారు.



## ముగ్గురు సిఎంలు ఏం మాట్లాడుకున్నరు ?

- ఆ చీకటి ఒప్పందం ఏమిటో ప్రజలకు చెప్పండి
- తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లేలా రేవంత్ నిర్ణయాలు
- మరోమారు విమర్శలు గుప్పించిన హరీష్ రావు

**హైదరాబాద్, నీలగిరివార్త :**

ఇటీవల కర్ణాటకలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన చీకటి ఒప్పందాలు ఏంటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు ప్రశ్నించారు. కర్ణాటకలో మూడు రాష్ట్రాల సీఎంలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను కూడా లోపలికి రానీయకుండా నలుగురే కూర్చుని ఏం ఒప్పందాలు చేసుకున్నారో సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణకు తీవ్ర నష్టం కలిగించేలా కర్ణాటకలో నవేలి, ఏపీలో గుండ్రేవుల ప్రాజెక్టులు కడతామంటుంటే మన ముఖ్యమంత్రి

మిగతా 2వ పేజీలో..

# కాంగ్రెస్ ఖేల్ ఖతమే!

- గులాబీలు కదం తొక్కితే కాంగ్రెస్ బంగాళాఖాతంలోకే
- సర్ కార్యక్రమాన్ని అందరూ సీరియస్‌గానే తీసుకోవాలి
- అర్హుల ఓట్లు ఒక్కటి కూడా తొలంగించకుండా చూడాలి
- పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు





**రంగారెడ్డి, నీలగిరివార్త :**

కార్యకర్తలే కథానాయకులై కదం తొక్కితే ప్రతి బూత్‌లో బీఆర్ఎస్ పార్టీకే మెజారిటీ వస్తదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం,ఎస్ఐఆర్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని కార్యకర్తలు అత్యంత సీరియస్‌గా తీసుకోవాలన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. డిజిటల్ రూపంలో పార్టీ సభ్యత్వ నమోదును పెద్దఎత్తున విజయవంతం చేయండి. ప్రతి కార్యకర్తకు పార్టీ తరపున ప్రత్యేక గుర్తింపు కార్డును ఇస్తామన్నారు. ఈ గుర్తింపు కార్డుతో కార్యకర్తలు ఎక్కడికెళ్లినా గౌరవం లభిస్తదన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల యుద్ధానికి ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహేశ్వరంలో బీఆర్ఎస్ కార్యకర్తల జోష్ చూస్తుంటే.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిపోయిన భావన కలుగుతోందని.. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయిపోయారని అనిపిస్తోందన్నారు. మహేశ్వరంలో మరోసారి సబితమ్మ గెలుపు తథ్యమని తేలిపోయింది.అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. కాంగ్రెస్ బంగాళాఖాతంలో కలిసేది పక్కా. బ్రహ్మాండంగా బీఆర్ఎస్ గెలిచేది పక్కా.. రాష్ట్రంలో గులాబీ జెండా

మిగతా 2వ పేజీలో..



### గంజాయి స్మగ్లింగ్ బ్యాచ్ పట్టివేత

- శంషాబాద్‌లో భారీ ఆపరేషన్
- 110కిలోల గాంజా స్వాధీనం


2 లో..



### సూర్యభాయ్ అరెస్ట్

- పారిపోతుండగా పట్టుకున్న పోలీసులు
- తక్కువ ధరకు బంగారం అంటూ బురిడీ

2 లో..



### స్కూల్ బస్సు కింద పడి బాలుడు మృతి

- యాదాద్రి జిల్లాలో ఘటన
- అన్న కోసం బస్సు వద్దకు వెళ్లిన రెండున్నరేళ్ల తమ్ముడు
- టైర్ కింద పడి దుర్మరణం

2 లో..



### 14 నైబర్‌హుడ్ సెంటర్లకు ఉచిత రవాణా

- ఈ- ఆటోలను ప్రారంభించిన మంత్రి సీతక్క
- జీవితాన్ని సవాల్‌గా స్వీకరిస్తే విజయాలను సాధించగలరని దివ్యాంగులకు మంత్రి సూచన
- దివ్యాంగులతో ప్రేమతో నడుచుకోవాలని పిలుపు

2 లో..

## ప్రపంచాన్ని ఆకర్శిస్తున్న తెలంగాణ రైజింగ్

- నైపుణ్యాభివృద్ధి ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు
- ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, నీలగిరివార్త :**

తమ ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణ రైజింగ్' విజన్ దేశీయ, అంతర్జాతీయ సంస్థల దృష్టిని ఆకర్షిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణలో శిక్షణ పొందిన యువతకు ప్రముఖ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయని వివరించారు. ఈ మేరకు సీఎం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఇటీవల జరిగిన నియామకాల్లో ష్నైడెర్ ఎలక్ట్రిక్ సంస్థలో 47 మంది యువకులు ఉద్యోగాలు పొందారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పుణెలోని టాటా మోటార్స్ యూనిట్‌లో 36 మంది

మిగతా 2వ పేజీలో..

## పౌరసత్వానికి, పాస్‌పోర్టుకు తేడా తెలియదా?

- బాధ్యతాయుత పదవిలో ఉన్న ఎంపి ఇలాగేనా వ్యాఖ్యలు
- అసదుద్దీన్ వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, నీలగిరివార్త :**

ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ భారత పాస్‌పోర్టులు, పౌరసత్వంపై ఇటీవల చేసిన వ్యాఖ్యలు చట్టపరంగా తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక ప్రజాప్రతినిధిగా, న్యాయవాదిగా ఉన్న అసదుద్దీన్‌కు పాస్‌పోర్టుకు, పౌరసత్వానికి మధ్య ఉన్న చట్టపరమైన తేడాలు తెలిసి ఉండాలని ఆయన హితవు పలికారు. రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్నవారు బాధ్యతాయుతంగా మాట్లాడాలని పేర్కొన్న కిషన్ రెడ్డి.. ప్రజలను తప్పుదారి పట్టించే ముందు అసదుద్దీన్ ఒవైసీ పౌరసత్వ చట్టం1955, పాస్‌పోర్ట్ చట్టం1967లను మరోసారి క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు. అసదుద్దీన్ వ్యాఖ్యలు చట్టంపై ఆయనకున్న అవగాహన లోపాన్ని, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో అయోమయం సృష్టించే ప్రయత్నాన్ని సూచిస్తున్నాయని మండిపడ్డారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇచ్చిన వివరణను కొందరు తప్పుగా చిత్రీకరిస్తున్నారని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. విదేశాంగ శాఖ వివరణ ప్రకారం భారత పాస్‌పోర్టు విలువలేనిదని అర్థం కాదని, పాస్‌పోర్టు ఒక్కటే భారత పౌరసత్వానికి తుది, ఖచ్చితమైన ఆధారం కాదని మాత్రమే ప్రభుత్వం పేర్కొందని ఆయన వివరించారు. భారత పౌరసత్వం అనేది ఎల్లప్పుడూ భారత రాజ్యాంగం , పౌరసత్వ చట్టం 1955 ప్రకారమే

మిగతా 2వ పేజీలో..

## 4 జిల్లాల తలరాత మార్చే వెలిగొండ

- భూములు ఇచ్చిన రైతులు త్యాగం మరువలేనిది
- తొలివిడతలో నిర్వాసితులకు 300 కోట్ల పరిహారం
- వెలిగొండ ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు
- నిర్వాసిత రైతులతో సిఎం చంద్రబాబు భేటీ



**మార్కాపురం, నీలగిరివార్త :**

నాలుగు జిల్లాల తలరాతలు మార్చే ప్రాజెక్టు వెలిగొండ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు వృథా కావని చంద్రబాబు అన్నారు. మార్కాపురం జిల్లా పర్యటనలో భాగంగా వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులను పరిశీలించిన అనంతరం నిర్వాసితులు, లబ్దిదారులతో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. శనివారం దోర్నాల మండలం గంటావానిపల్లిలో వెలిగొండ ప్రాజెక్ట్ నిర్వాసితులు, రైతులతో సీఎం సమావేశమయ్యారు. అనంతరం మాట్లాడుతూ నీళ్లు లేక చాలా మంది ఫ్లోరైడ్ వాటర్ తాగుతున్నారని.. కృష్ణా నదీ జలాలు ఈ ప్రాంతానికి వస్తాయని ఎవరూ ఆలోచన చేసి ఉండరని తెలిపారు. రాయలసీమ,

మిగతా 2వ పేజీలో..

## గోదావరి వరదలపై అప్రమత్తం కండి

- గతానుభవాలతో ముందస్తు నష్టనివారణ చర్యలు
- పుష్కరాల సందర్భంగా గోదావరి తీరం పరిశుభ్రంగా ఉండాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల ఆదేశాలు



**భద్రాద్రి కొత్తగూడెం, నీలగిరివార్త :**

గోదావరి వరదల వల్ల ప్రజానష్టం, పంట నష్టం లేకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంతం భద్రాచలం, పినపాక నియోజక వర్గాల్లో వరదల పట్ల జిల్లా యంత్రాంగాన్ని సన్నద్ధం చేశామని తెలిపారు. కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గోదావరి వరదల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికపై శనివారం జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వరదల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని

మిగతా 2వ పేజీలో..

## నాలుగు తరాల భూ వివాదం

**తీర్పు వెలువరించిన సుప్రీం కోర్టు**



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

నాలుగు తరాలుగా కొనసాగుతున్న ఒక భూవివాదానికి సుప్రీం కోర్టు తాజాగా ఫుల్ స్టాప్ పెట్టింది. భూమికి సంబంధించిన 1957 నాటి సేల్ డీడ్ చట్టబద్ధమేనంటూ జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్.వి అంజరియాలతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించడంతో వివాదానికి ఫుల్ స్టాప్ పడింది. ఈ కేసులో అప్పీలు చేసుకున్న సరాఫత్ అలీ పూర్వీకులు 1957లో ఉత్తరాఖండ్ హరిద్వార్‌లో కొంత భూమిని కొనుగోలు చేశారు. అప్పటికి సరాఫత్ అలీ మైనర్. నాటి నుంచీ ఆ భూమి సరాఫత్ అలీ కుటుంబం ఆధీనంలోనే ఉంది. భూమిని సరాఫత్ పూర్వీకులకు అమ్మిన కొందరు అభ్యంతరం చెప్పడంతో సేల్ డీడ్ జరిగినా మ్యూటేషన్ మాత్రం నిలిచిపోయింది. 1984లో వారు తమ

మిగతా 2వ పేజీలో..



### అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలి

మంత్రి పొంగులేటి ఆదేశం

2 లో..

### 15న ఉద్యోగుల కొత్త ఆరోగ్య పథకం ప్రారంభం

2 లో..

## ఆర్టీసీ కార్మికుల హామీలను నెరవేరుస్తున్నాం

- వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం తగదు
- మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ



**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శనివారం ఉదయం మీడియాతో మాట్లాడుతూ 32 డిమాండ్లలో 29 పరిష్కారానికి చర్యలు పూర్తి అయ్యాయన్నారు. 11శాతం పీఆర్సీ జులై జీతాల నుంచే అమలు చేయనున్నట్లు తెలిపారు. గుర్తింపు సంఘాల ఎన్నికలను త్వరలో నిర్వహిస్తామన్నారు. విలీన కమిటీలో కార్మిక ప్రతినిధులకు చోటు కల్పిస్తామని చెప్పారు. గుర్తింపు సంఘం ఎన్నికల తర్వాతే విలీన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. విలీన ప్రక్రియపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తుందన్నారు. కార్మికులను తప్పుదోవ పట్టించే

మిగతా 2వ పేజీలో..

## 15న ఉద్యోగుల కొత్త ఆరోగ్య పథకం ప్రారంభం

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షతన ఉద్యోగుల ఆరోగ్య పథకంపై ఎంప్లాయిస్ హెల్త్‌కేర్ ట్రస్టు సమావేశమైంది. జులై 15న ఉద్యోగుల కొత్త ఆరోగ్య పథకం ప్రారంభించాలని నిర్ణయించింది. వారం రోజుల్లో ఆస్పత్రుల యాజమాన్యాలతో ట్రస్టు సభ్యులు సమావేశం కానున్నారు. అనంతరం నూతన ఈహెచ్ఎస్ నిబంధనలను ట్రస్టు విడుదల చేయనుంది. భార్యాభర్తల్లో ఎవరైనా ఒకరి నుంచి మాత్రమే చందా తీసుకోవాలని ట్రస్టు నిర్ణయించింది. ప్యాకేజీ రేట్లు, ఆస్పత్రుల జాబితాను వచ్చే సమావేశంలో ఖరారు చేయాలని నిర్ణయించారు.

## స్కూల్ బస్సు కింద పడి బాలుడు మృతి

**భువనగిరి, నీలగిరివార్త :** యాదాద్రి జిల్లా భువనగిరి మండలం వడపర్తిలో విషాదం చోటు చేసుకుంది. స్కూల్ బస్సు కింద పడి రెండున్నరేళ్ల బాలుడు మృతి చెందాడు. పెద్ద కుమారుడిని దింపేందుకు తల్లి స్కూల్ బస్సు దగ్గరికి వెళ్లింది.అన్న కోసం ఆమె వెనకే బాలుడు కూడా వెళ్లాడు. డ్రైవర్ గమనించకుండా బస్సును ముందుకు తీసేయడంతో టైరు కింద పడి బాలుడు మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వీబీజీ రామ్‌జీ చట్టాన్ని అంగీకరించేది లేదు

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, నీలగిరివార్త :** వీబీజీ రామ్‌జీ చట్టాన్ని అంగీకరించేది లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ చట్టం రైతులు, గ్రామీణ పేదల ఉపాధిని దెబ్బతీసేలా ఉందని అన్నారు. వీబీజీ రామ్‌జీ పథకంపై తెలంగాణ క్యాబినెట్ సబ్ కమిటీ శనివారం సమావేశమైంది. వీబీజీ రామ్‌జీ పథకం అమలుపై చర్చించారు. పేదల భవిష్యత్‌ను తాకట్టు పెట్టే చట్టాన్ని అంగీకరించం. వీబీజీ రామ్‌జీ చట్టంపై సుప్రీం కోర్టును ఆశ్రయించాలన్న యోచనలో ఉన్నాం. కేరళ, కర్ణాటకలతో కలిసి ఉమ్మడి కార్యాచరణ రూపొందిస్తాం' అని ఉత్తమ్ వెల్లడించారు.

## ఏసిబికి చిక్కిన పంచాయతీ కార్యదర్శి

### లంచం తీసుకుంటుండగా పట్టివేత

**ఖమ్మం, నీలగిరివార్త :** ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం బాణాపురం పంచాయతీ కార్యదర్శి తమ్మిశెట్టి సురేశ్‌ను శనివారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ రమేష్ కథనం మేరకు.. ముదిగొండ మండలం బాణాపురానికి చెందిన ఓ రైతు తన తండ్రి ఇచ్చిన ఐదు గుంటల స్థలంలో రేకుల గది నిర్మాణానికి, ఇంటి నంబర్ కోసం గత నెల 19న దరఖాస్తు చేసుకున్నాడు. ఇంటి నిర్మాణం అనుమతి,ఇంటి నంబర్ కేటాయించటానికి పంచాయతీ కార్యదర్శి సురేష్.. బాధితుడ్ని రూ .40వేలు లంచం డిమాండ్ చేశారు. అంత నగదు ఇచ్చుకోలేనని రూ .25 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు.అనంతరం ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శనివారం ముదిగొండలోని రైతు వేదిక వద్ద బాధితుడి నుంచి రూ.25వేలు లంచం తీసుకుంటుండగా సురేశ్‌ను రెడ్ హ్యాండ్‌డెగా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ రమేష్ తెలిపారు.

## అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలి

### అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం



**ఖమ్మం, నీలగిరివార్త :** పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. మండలంలోని దుబ్బతండా, లాల్ సింగ్ తండా, జీళ్లచెరువు గ్రామాల్లోని పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ గ్రామాల్లో రూ.16.13 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్లు, వంతెనల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. వర్షాకాలంలో తండా వాసులకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోకుండా ఉండేందుకే త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. వానలు పడుతున్నా అభివృద్ధి పనులు కొనసాగుతాయని.. నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## 14 నైబర్‌హుడ్ సెంటర్లకు ఉచిత రవాణా

### ఈ- ఆటోలను ప్రారంభించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్, నీలగిరివార్త :** దివ్యాంగుల కోసం రాష్ట్రంలోని 14 నైబర్ హుడ్ సెంటర్లకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించే లక్ష్యంతో ఈ-ఆటోల పంపిణీని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది. కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. హెలెన్ కెల్లర్ జయంతి సందర్భంగా దివ్యాంగుల రవాణా సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఈ-ఆటోలను పంపిణీ చేయడం శుభపరిణామమని మంత్రి సీతక్క అన్నారు. దివ్యాంగులు జీవితాన్ని సవాల్‌గా స్వీకరిస్తే అసాధారణ విజయాలను సాధించగలరని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, వారి అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.

## ఆర్టీసీ కార్మికుల హామీలను నెరవేరుస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

ప్రచారాలను నమ్మొద్దన్నారు. ఎన్నికల నోడల్ అధికారిగా జేఎల్‌సీ సునీత నియామకం జరిగిందన్నారు. ఏపీ తరహా ఇబ్బందులు రాకుండా విలీన విధివిధానాలను రూపొందించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కొంతమంది కార్మిక సంఘాల నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తూ కార్మికులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం బాధాకరమని ఆయన అన్నారు. ఆర్టీసీ సమ్మె సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో లతో కలిసి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుతో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారులు ÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్ , ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ,ఇతర ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రతి కార్మిక సంఘం నుంచి ఇద్దరు చొప్పున దాదాపు 30 మంది కార్మిక సంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా 14 గంటల పాటు చర్చించి అందరి ఆమోదంతో ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి గుర్తుచేశారు. సమావేశంలో మొత్తం 32 డిమాండ్లలో 29 అంశాలు ఆర్టీసీ యాజమాన్యం పరిధిలో, మూడు అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నట్లు నిర్ణయించడం జరిగిందన్నారు.

# నేడు పల్స్ పోలియో

### చిన్నారులకు పోలియో చుక్కలకు ఏర్పాట్లు

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ ఆదివారం పల్స్ పోలియో నిర్వహించనున్నారు.అయిదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్రంలోని నవజాత శిశువులు మొదలుకుని 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. జూన్ 28న రాష్ట్రవ్యాప్తంగా పోలియో బూత్‌లలో డ్రాప్స్ వేస్తారు. ఈ నెల 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి మిగతా చిన్నారులకూ పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లో పట్టణ ప్రాంతాలు అధికంగా ఉండటంతో జులై 1న అదనంగా మరో రోజు కార్యక్రమం కొనసాగుతుంది. ఇకపోతే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇప్పటికే ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలోని 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఒక్కరు కూడా మిగిలిపోకుండా బూత్‌లు, మొబైల్ బృందాలు, ఇంటింటి సర్వేల ద్వారా పోలియో డ్రాప్స్ అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వలస కార్మికుల పిల్లలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు,



పట్టణ ప్రాంతాల్లోని బస్తీలు, కొత్త కాలనీలు, , గిరిజన ప్రాంతాల్లోని చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమం, మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యాశాఖ, ఆర్టీసీ తదితర శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. తెలంగాణలో చివరి పోలియో కేసు 2007లో నమోదైందని, పోలియో రహిత హోదాను ఉమ్మడి రాష్ట్రంలోనే సాధించామని ఈ సందర్భంగా అధికారులు గుర్తు చేశారు.

## గంజాయి స్మగ్లింగ్ బ్యాచ్ పట్టివేత

- శంషాబాద్‌లో భారీ ఆపరేషన్
- 110 కిలోల గంజాయి స్వాధీనం

**హైదరాబాద్, నీలగిరివార్త :** హైదరాబాద్ నగర శివార్లలో అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ఒక ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. 110కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు శంషాబాద్ డీసీపీ రాజేష్ మీడియాకు వెల్లడించారు. గంజాయి విలువ మార్కెట్లో రూ. 56 లక్షలు ఉంటుందని తెలిపారు. నలుగురు అంతర్రాష్ట్ర గంజాయి పెడ్లర్లను అరెస్ట్ చేయడంతో పాటు, రవాణాకు ఉపయోగించిన 2 కార్లు, 4 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ముఠా ఒడిశా రాష్ట్రం నుండి మహారాష్ట్రకు హైదరాబాద్ మీదుగా గంజాయిని అక్రమంగా తరలిస్తోంది. ఇందుకోసం టాటా హారియర్, మారుతి ఎర్టిగా వంటి లగ్జరీ వాహనాలను వినియోగించారు.పోలీసులకు దొరకకుండా ఉండేందుకు వీరు ఎంతో పకడ్బందీగా ప్లాన్ చేశారు.ఇందులో ఒక వాహనాన్ని 'పైలట్' వాహనంగా ముందు పంపిస్తూ.. మార్గమధ్యంలో ఎక్కడైనా పోలీస్ చెక్‌పోస్టులు, తనిఖీలు ఉన్నాయా అనే సమాచారాన్ని అందిస్తూ ఎస్కార్ట్‌గా వ్యవహరించేవారు. టోల్‌గేట్లలో పోలీసుల నిఘాకు చిక్కకుండా ఉండేందుకు స్మగ్లర్లు చాకచక్యంగా వాహనాలకు నకిలీ మహారాష్ట్ర నెంబర్ ప్లేట్లను ఉపయోగించారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు బొంగులూరు ఔటర్ రింగ్ రోడ్ గేట్ సమీపంలో ఈ రెండు వాహనాలను అడ్డుకుని గంజాయిని పట్టుకున్నారు. స్మగ్లర్లు ఒడిశాలోని బెర్హంపూర్‌కు చెందిన సరఫరాదారు ప్రభిత్ర ప్రధాన్ నుండి కేవలం రూ. 4 వేలకే కిలో గంజాయిని కొనుగోలు చేస్తున్నట్లు విచారణలో తేలింది. ఆ గంజాయిని మహారాష్ట్రకు తరలించి అక్కడ వినియోగదారులకు కిలో రూ. 20 వేల నుండి రూ. 30 వేల వరకు విక్రయిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. కాగా, ఈ ముఠాలో కీలకమైన ప్రధాన సూత్రధారి ప్రణవ్ సింగ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలింపు చర్యలు చేపట్టామని డీసీపీ తెలిపారు.

## కాంగ్రెస్ ఖేల్ ఖతమే..

మొదటిపేజీ తరువాయి..

ఎగిరేది పక్కా తెలంగాణ నలుదిశలా ఒకే నినాదం మారుమోగుతోంది. అదే కాంగ్రెస్ పోవాలె.. కేసీఆర్ రావాలే. రాష్ట్రంలో వికాసం పోయింది.. విధ్వంసం, విషాదం మాత్రమే మిగిలిందన్నారు. కేసీఆర్ కిట్ పోయింది.. కరెంటు కోతల కాలం వచ్చింది.రైతుబంధు పోయింది..రాహుల్ బంధు వచ్చింది. రాష్ట్రంలో సంక్షేమ పథకాల పాతర.. కుంభకోణాల జాతర నడుస్తోంది. సీఎంగా రేవంత్ ఉన్నా.. ప్రజలు కేసీఆర్ తలుచుకుంటున్నరని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణలో ఉద్యమంలో మహేశ్వరం ముద్దుబిడ్డ సిరిపురం యాదయ్య ఓయూ వద్ద రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేశారు. ఎంతోమంది అమరవీరుల త్యాగాల



స్ఫూర్తితోనే.. పదేళ్ల పాలన సాగింది. ప్రజాసంక్షేమం.. ప్రగతిపథం.. రెండు జోడెడ్లలా ముందుకు సాగాయి. ఇవాళ బీఆర్ఎస్ ఓడిపోవడం వల్ల ఎవరు నష్టపోయారో ఆలోచించండి. కేసీఆర్‌కు పదవులు కొత్త కాదు. ఎన్నో పదవులను త్యాగం చేశారని.. సుదీర్ఘ అనుభవం కేసీఆర్ సొంతం అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ముగ్గురు సిఎంలు ఏం మాట్లాడుకున్నరు?

మొదటిపేజీ తరువాయి..

చారిత్రక ఒప్పందం అంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. గతంలో గుండ్రేవులకు నీళ్లు ఇవ్వబోమని ట్రిబ్యునల్ చెప్తే, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాన్ని రానీయకుండా అడ్డుకున్నామని, కానీ ఇప్పుడు ఏపీ ముఖ్యమంత్రి తన శిష్యుడైన తెలంగాణలో సీఎం అయ్యాడనే ధీమాతో మళ్లీ ఆ ప్రాజెక్టును ముందుకు తెచ్చారని ఆరోపించారు. ఆర్‌డీఎస్‌కు పక్కా నీటి కేటాయింపులపై ఏమైనా స్పష్టమైన హామీ వచ్చిందా అని ప్రశ్నిస్తూ, రేవంత్ రెడ్డికి నీటి వాటాలపై కనీస అవగాహన లేదని హరీష్ రావు ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కాంప్రమైజ్ అయినా బీఆర్ఎస్ అస్సలు ఒప్పుకోదని స్పష్టం చేశారు. గత అరవై ఏళ్లలో కాంగ్రెస్ ఏడాదికి సగటున 4 టీఎంసీల చొప్పున అనుమతులు తెస్తే, బీఆర్ఎస్ హయాంలో ప్రతి ఏడాది 44 టీఎంసీల చొప్పున పర్మిషన్లు తెచ్చామని గుర్తుచేశారు. మనకు రావాల్సిన 968 టీఎంసీలలో 830 టీఎంసీలకు అనుమతులు తెచ్చుకున్నామని, ఇంకా 138 టీఎంసీల అనుమతులు రావాల్సి ఉందని వివరించారు. ఏపీ ప్రభుత్వం అక్రమంగా 'బనకచర్ల' ప్రాజెక్ట్ నిర్మిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోయిందని, ఆ నిద్రను తట్టిలేపింది బీఆర్ఎస్సేనని చెప్పారు. పాలమూరు పేరిట సమ్మక్క సారక్క ప్రాజెక్టును రేవంత్ రెడ్డి ఎండబెడుతున్నారని, తాగేందుకు మంచి నీళ్లు లేక పాలమూరు తీవ్రంగా నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

## పౌరసత్వానికి, పాస్‌పోర్టుకు తేడా తెలియదా?

మొదటిపేజీ తరువాయి..

నిర్ణయించబడుతుందని స్పష్టం చేశారు. పాస్‌పోర్ట్ చట్టం1967 ప్రకారం పాస్‌పోర్టు అనేది ప్రధానంగా విదేశీ ప్రయాణాల కోసం ఉపయోగించే ఒక పత్రం మాత్రమేనని కేంద్ర మంత్రి తెలిపారు. ఆ చట్టంలోని సెక్షన్ 20 ప్రకారం.. ప్రజాహితం దృష్ట్యా భారత పౌరుడు కాని వ్యక్తికి కూడా కేంద్ర ప్రభుత్వం పాస్‌పోర్టు లేదా ట్రావెల్ డాక్యుమెంట్‌ను జారీ చేసే ప్రత్యేక అధికారాన్ని కలిగి ఉంటుందని గుర్తుచేశారు. గతంలో కూడా ఇటువంటి ప్రత్యేక సందర్భాలు ఉన్నాయని, అందువల్ల పాస్‌పోర్టును మాత్రమే పౌరసత్వానికి తుది ప్రాతిపదికగా పరిగణించలేమని చెప్పారు. ఇది ఇప్పటికప్పుడు తెచ్చిన కొత్త నిబంధన కాదని, 1967లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఈ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. దాదాపు 60 ఏళ్లుగా అమల్లో ఉన్న చట్టపరమైన అంశాన్ని ఇప్పుడు మోదీ ప్రభుత్వంపై నెట్టడం అవగాహన లోపమో, లేదా వాస్తవాలను దాచిపెట్టే కుట్రో అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌరసత్వ చట్టం1955 ప్రకారం ఒక వ్యక్తికి భారత పౌరసత్వం అనేది జననం, వంశపారంపర్యం, నమోదు లేదా నేచురలైజేషన్ ప్రక్రియల ద్వారా మాత్రమే లభిస్తుందని కిషన్ రెడ్డి వివరించారు.



గతంలో 2013లో బొంబాయి హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ.. పాస్‌పోర్టు, జనన ధృవీకరణ పత్రం వంటి పత్రాలు మాత్రమే పౌరసత్వాన్ని నిరూపించడానికి పూర్తిగా సరిపోవని న్యాయస్థానం స్పష్టం చేసిందని, దేశంలోని ఇతర హైకోర్టులు కూడా ఇదే సూత్రాన్ని అనుసరించాయని గుర్తుచేశారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎలాంటి కొత్త విధానాన్ని లేదా నిబంధనను ప్రకటించలేదని, దేశ చట్టాలు, న్యాయస్థానాలు ఇప్పటికే స్పష్టం చేసిన పాత అంశాన్నే మరోసారి పునరుద్ఘాటించిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## సూర్యభాయ్ అరెస్ట్

**హైదరాబాద్, నీలగిరివార్త :** గోల్డ్ మ్యాన్ సూర్యభాయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నుంచి షాద్‌నగర్ పారిపోతుండగా పోలీసులు పట్టుకున్నారు. తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తానంటూ అమాయకులను సూర్య భాయ్ బురిడీ కొట్టించాడు.డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే బాధితులపై కేసు పెట్టాడు. చివరకు అసలు రంగు బయటపడటంతో పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా గోల్డ్ మ్యాన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.గోల్డ్‌మ్యాన్ మాటలు నమ్మి హిమాయత్‌నగర్, నీలోఫర్‌కు చెందిన బాధితులు దాదాపు రూ.30 లక్షలు ఇచ్చారు. అయితే బంగారం ఇవ్వకపోవడంతో సూర్య ఇంటికి వెళ్లిన బాధితులు.. తమ డబ్బులు తమకు తిరిగి ఇచ్చేయాలని కోరారు. దీంతో తన వద్ద ఉన్న 3 ఐఫోన్లు, రూ.20 లక్షల చెక్ ఇచ్చి బాధితులను పంపించేశాడు. అనంతరం తనను బెదిరించి ఫోన్‌లాక్కెల్లారంటూ సూర్య భాయ్ పోలీసులను తెలిపారు. ఈ విషయంలో లోతుగా దర్యాప్తు చేసిన పోలీసులు అసలు నిజాన్ని బయటపెట్టారు.

## ప్రపంచాన్ని ఆకర్శిస్తున్న తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

విద్యార్థులు ఎంపికయ్యారని చెప్పుకొచ్చారు. అలాగే ఫాక్స్‌కాన్ సంస్థకు చెందిన ఆపిల్ ఐఫోన్ విభాగంలో 14 మంది మహిళా విద్యార్థినులు ఉద్యోగాలు సాధించారని తెలిపారు. బ్లూ కాలర్ ఉద్యోగాల రంగంలో తెలంగాణను దేశానికే కేంద్రంగా తీర్చిదిద్దాలనేలక్ష్యంతో తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ అందిస్తూ, ఉద్యోగ కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న నైపుణ్యవంతమైన మానవ వనరులు, పారిశ్రామిక అనుకూల విధానాలు, మెరుగైన మౌలిక వసతులు ప్రపంచస్థాయి సంస్థలను ఆకర్షిస్తున్నాయని సీఎం తెలిపారు.

## 4 జిల్లాల తలరాత మార్చే వెలిగొండ

మొదటిపేజీ తరువాయి..

మార్కాపురం ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకురావాలని ఎన్టీఆర్ ఆలోచన చేశారని గుర్తుచేశారు.1996 మార్చి 26న వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించామని.. రూ.900 కోట్లు పునరావాసం కోసం కేటాయించామన్నారు. రూ.300 కోట్లు మొదటి విడతలో నిర్వాసితులకు ఇస్తున్నామని చెప్పారు. ఏపీలో చాలా ఇబ్బందులు ఉన్నాయని సీఎం అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వొచ్చు. సుంకేశుల గ్యాప్ పనులను 1998లోనే ప్రారంభించాం. గత ప్రభుత్వాలు కూడా మాలాగే చేసుంటే పరిస్థితి మరోలా ఉండేది. మార్కాపురం జిల్లాలో పండ్లతోటలు బాగా రావాలన్నారు. భూములు ఇచ్చిన రైతుల త్యాగం గొప్పది. మీరు ఇచ్చిన భూముల వల్ల నాలుగైదు జిల్లాలు బాగు పడతాయి. వెలిగొండ నీళ్లు వచ్చాక చుట్టు పక్కల భూముల విలువ పెరుగుతుంది. మాది ప్రజా ప్రభుత్వం.. అందరికీ లబ్ధి చేకూరుస్తాం. కరవు జిల్లా పరిస్థితులు తెలిసిన కలెక్టర్‌ను నియమించామని సీఎం తెలిపారు.మోసాలు చేయడంలో గొడ్డలి పార్టీ నేతలు దిట్ట. వైకాపా నేతలు కళ్లు ఆర్పకుండానే అబద్ధాలు చెబుతున్నారు. ఆ పార్టీ నేతలు ఇప్పుడు వితండ వాదం చేస్తున్నారు. వెలిగొండ పేరుతో వైకాపా ప్రభుత్వం మోసాలు చేసింది. టన్నెల్-2లో బోరు ఇరుక్కు పోయినా ప్రాజెక్టును ప్రారంభించేశారని మండిపడ్డారు.

## గోదావరి వరదలపై అప్రమత్తం కండి

మొదటిపేజీ తరువాయి..

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గోదావరి వరదల సన్నద్ధతపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశంలోపలు సూచనలు చేశారు. పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత వరదల అనుభవాలను పరిగణలోకి తీసుకుని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని దిశానిర్దేశర చేశారు. వరదల వల్ల రహదారులు బ్లాక్ అయ్యే గ్రామాలను గుర్తించాలని సూచించారు. అత్యవసర వైద్యసేవలు, నిత్యావసర వస్తువుల రవాణాకు అడ్డంకులు లేకుండా యాక్షన్ ప్లాన్ ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.


## నాలుగు తరాల భూ వివాదం

మొదటిపేజీ తరువాయి..

అభ్యంతరాలను వెనక్కు తీసుకోవడంతో మ్యూటేషన్ కూడా పూర్తయ్యింది. అయితే, 1991లో ప్రభుత్వం భూమి ఏకీకరణ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ క్రమంలో తనను భూమిదారుగా గుర్తించాలని సరాఫత్ దరఖాస్తు చేసుకున్నారు. 1993లో కన్సాలిడేషన్ అధికారి సరాఫత్ హక్కులను గుర్తించారు. అయితే, సరాఫత్ భూమిపై కో టెన్యూర్ హక్కులున్న మరికొందరు అభ్యంతరం లేవనెత్తారు. దీంతో 1999లో కన్సాలిడేషన్ అధికారి సరాఫత్ కుటుంబానికి వ్యతిరేకంగా తీర్పు వెలువరించారు. యూపీ జమీందారీ భూములు రద్దు చట్టం ప్రకారం 1957 నాటి సేల్ డీడ్ చెల్లదన్నారు. అంతేకాకుండా నాటి సేల్ డీడ్‌పై సంతకం చేసిన సాక్షి వివరాల్లో స్పష్టత లేకపోవడంతో సరాఫత్ కుటుంబానికి వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. చివరకు హైకోర్టులో కూడా సరాఫత్ కుటుంబానికి చుక్కెదురైంది. ఈ కేసులో సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. సాక్షి వివరాల్లోని స్వల్ప లోపాల ఆధారంగా సేల్ డీల్ చెల్లదని చెప్పలేమని పేర్కొంది. ఫిర్యాదు కూడా లేకపోవడాన్ని కోర్టు పేర్కొంది. జమీందారీ చట్టానికి 1981లో చేసిన సవరణలు 1957కు వర్తించవని కూడా పేర్కొంది. నాటి సేల్ డీడ్ చెల్లుతుందంటూ తీర్పు వెలువరించింది.

## సీషెల్స్ చేరుకున్న ప్రధాని మోడీ

మొదటిపేజీ తరువాయి..



కచ్ డ్యాన్స్ కూడా భాగమైంది. మన ప్రవాస భారతీయులు భారతదేశం లోని వివిధ ప్రాంతాల సంస్కృతులను కాపాడుకుంటున్న తీరు నిజంగా అభినందనీయం' అని పేర్కొ న్నారు. ఇక, పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య జరిగిన పలు ఒప్పందాలపై ప్రధాని మోదీ సంతకాలు చేశారు. అనంత రం బొటానికల్ గార్డెన్‌కు వెళ్లారు. 194 ఏళ్ల తాబేలును వీక్షించారు. ఆ తర్వాత ప్రవాస భారతీయులతో మోదీ సమావేశం అయ్యారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# జన్మనిచ్చిన అమ్మను మరవద్దు

## పునర్జన్మనిచ్చిన ఇందిరమ్మను మరవద్దు

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

ఇందిరమ్మ ముందుచూపుతోనే గిరిజనులకు నేడు రిజర్వేషన్స్ కల్పించబడ్డాయని ఆమె రుణం తీర్చుకోలేమని తరతరాలుగా గిరిజనులు ఆదివాసులు ఇందిరమ్మను ఎన్నటికీ మర్చిపోరని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన "ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్ర" సభలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని ప్రసంగించారు. "గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించి 50 సంవత్సరాలు" పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ బస్సు యాత్ర కాంగ్రెస్ పార్టీ గిరిజనుల పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, "జన్మనిచ్చిన అమ్మను మరవద్దు -- పునర్జన్మనిచ్చిన ఇందిరమ్మను మరవద్దు" అని పేర్కొన్నారు. గిరిజనులు, ఎరుకలు, యానాదులు వంటి వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం చేయాలనే లక్ష్యంతో అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని ఎస్టీ రిజర్వేషన్లు కల్పించిందని గుర్తు చేశారు. గిరిజనులకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో అవకాశాలు కల్పించి వారి జీవితాల్లో వెలుగు నింపిన పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని ఆయన అన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడం, గిరిజన గురుకులాల ఏర్పాటు, విద్యా సౌకర్యాల విస్తరణ, రోడ్లు, తాగునీరు, ఉపాధి అవకాశాల కల్పన వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే అమలయ్యాయని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తోందని పేర్కొన్నారు. గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడటం, వారి హక్కులను పరిరక్షించడం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని ఆయన స్పష్టం చేశారు. గిరిజన సమాజం కాంగ్రెస్ పార్టీపై విశ్వాసాన్ని కొనసాగించాలని, అభివృద్ధి మరియు సామాజిక న్యాయం కోసం అందరూ కలిసి ముందుకు రావాలని ఎమ్మెల్యే బాలు నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గిరిజన సోదరులు పాల్గొన్నారు.



# దేవరకొండలో ఇంటింటికీ ఓటర్ పత్రాల పంపిణీ

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలో అర్హులైన ప్రతి ఓటరుకు ఓటర్ పత్రాలను అందేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా గత రెండు రోజులుగా పట్టణ వ్యాప్తంగా ఇంటింటికీ తిరిగి ఓటర్ స్లిప్పులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు.?ఈ కార్యక్రమంలో భాగంగా 96 మరియు 97వ బూతుల పరిధిలో బి.ఎల్.ఓ లు సురిగి సాయి, గుద్దేటి వినోద లు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు పత్రాలను అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, 10వ వార్డు కౌన్సిలర్ గుద్దేటి మాధవి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రైస్, ఇంచార్జి జయప్రకాశ్ నారాయణ, నల్లగాసు సత్యనారాయణ, తిరుపతమ్మ, లచ్చిరాం, వంశీ తదితరులు పాల్గొన్నారు.?ఈ సందర్భంగా కౌన్సిలర్ గుద్దేటి మాధవి మాట్లాడుతూ, అర్హులైన ఓటర్లందరికీ పత్రాలు అందేలా బి.ఎల్.ఓలు సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఓటర్లు తమకు అందిన పత్రాలను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు.



# పక్షవాతం బాధితులకు ఉచిత చికిత్స..

## మరోసారి మానవత్వం చాటిన భాస్కర్ ఫౌండేషన్

## బెంగళూరుకు ప్రత్యేక బస్సు ఏర్పాటు.. నిరుపేదలకు చేయూత

చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, జూన్ 27:



పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో సేవా కార్యక్రమాలను విస్తరిస్తున్న జూలం భాస్కర్ ఫౌండేషన్ పక్షవాతం (స్ట్రోక్) బాధితుల కోసం మరో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నడవలేని, మాట్లాడలేని స్థితిలో ఉన్న నిరుపేద రోగులకు బెంగళూరులో నిపుణుల పర్యవేక్షణలో ఉచిత చికిత్స అందించనున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు ఇరుగదిండ్ల అశోక్ తెలిపారు. ఈ నెల 29వ తేదీ సోమవారం ఉదయం 11:30 గంటలకు చౌటుప్పల్‌లోని జూలం ఫౌండేషన్ కార్యాలయం నుంచి ప్రత్యేక బస్సు బెంగళూరుకు బయలుదేరనుంది. అర్హులైన పక్షవాతం బాధితులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్సతో పాటు ప్రయాణ ఏర్పాట్లను కూడా ఫౌండేషన్ చేపడుతోందన్నారు. చికిత్సకు వచ్చే వారు ఆధార్ కార్డు జిరాక్స్, సంప్రదింపు ఫోన్ నంబర్ వెంట తీసుకురావాలని, రోగితో పాటు ఒక సహాయకుడు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. సేవాభావంతో పనిచేస్తున్న జూలం భాస్కర్ ఫౌండేషన్ ఇప్పటికే విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల ప్రశంసలు పొందింది. పక్షవాతం బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని తిరిగి పొందాలని అశోక్ కోరారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా రెండు సైకిళ్ళు విద్యార్థులకు అందజేత

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రెండు సైకిళ్లు బహూకరణ

దేవరకొండ నీలగిరి వార్త

చదువు ద్వారానే ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం దేవరకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లోని ఇద్దరు విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గత సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పరీక్ష సామాగ్రిని అందించే కార్యక్రమానికి విచ్చేయడం జరిగిందని ఆరోజు లయన్ గాజుల రాజేష్ జన్మదిన సైతం కావడంతో దూర భారం నుండి నడుచుకుంటూ వస్తున్న ఇద్దరు విద్యార్థులకు సైకిల్ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. నేడు ఆ విద్యార్థులకు లయన్ నారాయణరెడ్డి, లయన్ గాజుల రాజేష్ ఇద్దరి ఆర్థిక సాయంతో అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అందించిన సైకిళ్లను సద్వినియోగం చేసుకొని విద్యను అభ్యసించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి లయన్ గాజుల రాజేష్, జెడ్సి వనం శ్రీనివాసులు, లతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా సైకిళ్లను అందించడం ఆనందదాయకం. ఇదే పాఠశాలలో ఘాజీ నగర్ గ్రామానికి చెందిన విద్యార్థి శివ మాట్లాడుతూ తాను ఘాజీ నగర్ గ్రామం నుండి ప్రతిరోజు నడుచుకుంటూ పాఠశాలకు వస్తున్నానని తెలిపారు. తనకు సైకిల్ అందించడం ఆనందదాయకంగా ఉందని తెలిపారు. మరొక విద్యార్థిని అఖిల స్థానిక జంగాల కాలనీ నుండి పాఠశాలకు నిత్యం నడుచుకుంటూ వస్తున్నానని రాజేష్ ,నారాయణరెడ్డి సార్లు తనకు సైకిల్ అందించడం ఎంతో సంతోషంగా ఉందని ప్రతినిత్యం సైకిల్ పై వచ్చి పాఠశాలలో విద్యను అభ్యసిస్తానని అందుకు లయన్స్ క్లబ్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ వారిని సన్మానించిన ప్రధానోపాధ్యాయులు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆఫ్ దేవరకొండ తమ పాఠశాలకు విచ్చేసి రెండు సైకిళ్లను అందించడం ఎంతో సంతోషదాయకంగా ఉందని లయన్స్ క్లబ్ చేస్తున్నటువంటి కృషి సామాజిక సేవ విద్యా కార్యక్రమాలు అభినందనీయమని తామ పాఠశాల విద్యార్థులకు ఇప్పటికే అనేక సార్లు పాఠశాలకు సహకారం అందించారని పాఠశాల పక్షాన కృతజ్ఞతలు తెలియజేసినట్టు పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ తెలిపారు .




# ప్రమాదకరంగా మారిన కంపచెట్ల సర్పంచ్ చొరవతో తొలగింపు:

## హర్షం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలం, కొండ భీమనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 167వ జాతీయ రహదారిపై ఉన్న డబల్ బెడ్‌రూమ్ కాలనీ సమీపంలోని మూలమలుపు వద్ద రోడ్డుకు అడ్డంగా పెరిగిన కంపచెట్లను గ్రామ సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీను ఆధ్వర్యంలో శనివారం తొలగించారు.?గత కొంతకాలంగా సదరు మూలమలుపు వద్ద కంపచెట్లు దట్టంగా పెరిగి, రోడ్డుపైకి రావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రయాణికులు నిత్యం భయాందోళనలకు గురవుతుండేవారు. ఈ పరిస్థితిని గమనించిన సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీను, ప్రమాదాలను నివారించేందుకు తక్షణమే స్పందించి, సిబ్బందితో కలిసి కంపచెట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు.?సర్పంచ్ శ్రీను చేపట్టిన ఈ చర్యపై స్థానిక ప్రజలు, 167వ జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. సకాలంలో స్పందించి, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా రోడ్డును శుభ్రం చేయించిన సర్పంచ్‌కు పలువురు అభినందనలు తెలిపారు.







# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని యువతకు పిలుపు

కరీంనగర్ జూన్ 26నీలగిరి వార్త


కరీంనగర్ నగరంలోని 36వ డివిజన్ మారుతీనగర్‌లో హమ్ (హోమ్) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన, విలువలతో కూడిన జీవితాన్ని గడపాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజం, దేశాభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో యువతతో కలిసి "డ్రగ్స్‌కు నో చెప్పండి -- జీవితానికి అవును చెప్పండి" అనే నినాదాలతో అవగాహన కల్పించి, మాదకద్రవ్యాల నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ కార్పొరేటర్ తోట అనిల్, సంస్థ కోశాధికారి టి. తిరుపతి, సభ్యులు శేఖర్, కళ్యాడపు నరేష్, సదానందం, విజయ్, సిహెచ్ మాధవ్, డివిజన్ యువత మరియు ఆటో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.




# ఉద్యమకారులకు పెన్షన్, ఇంటి స్థలాలు ఇవ్వాలి

కమాన్ పూర్‌నీలగిరి వార్తజూన్ 26.

తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారునికి పెన్షన్ తో పాటు ఇంటి స్థలాలు ఇవ్వాలి అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల ఇన్చార్జి కావేటి సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కమాన్ పూర్ క్రాస్ రోడ్ వద్ద విలేఖల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 28న హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనశీ విజయవంతం చేయండి అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి కావటి సతీష్ యాదవ్ పిలుపుని చ్చారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో జూన్ 28న హైదరా బాద్‌లో నిర్వహించనున్న ఉద్యమకా రుల ఆత్మీయ సమ్మేళనం ను విజయవంతం చేయాలని ఆ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్. కావటి సతీష్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం కమాన్ పూర్ ఎక్స్ రోడ్ వద్ద ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం నియమించిన కేకే కమిటీ నివేదికపై తక్షణమే స్పందించి, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ మరియు గుర్తింపు, గౌరవం సరైన భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సమస్యలపై సానుకూలంగా స్పందించి, వారి సంక్షేమం కోసం కే కే కమిటీని నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఉద్యమకారులను ఆదుకునే విషయంలో ప్రభుత్వం మరింత చొరవ చూపాలని ఆయన కోరారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నట్లు, ఉద్యమకారులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పలువురు ఉద్యమ నాయకులు, ప్రతినిధులు పాల్గొని ఉద్యమకారుల సమస్యల పరిష్కారంపై దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు.



# హ్యాట్రిక్ ఎమ్మెల్యే ఇలాఖాలోఅన్నీ అవస్తలే....మొన్నటి దాకా సూరారం....నేడు గండిమైసమ్మ చౌరస్తా లో భారీగా ట్రాఫిక్





**ఇక్కడ సంవత్సరం పొడువునా రోడ్డు నిర్మాణం జరుగును...**

**రోజు కిలోమీటర్ల ట్రాఫిక్ జాం...**

**అనునిత్యం పైప్ లైన్ నిర్మాణ పనులు...ట్రాఫిక్ జామ్ లు**

**ప్రయాణికుల అవసస్థలు....పద్మ వ్యూహంలా రహదారి...**

**ఈ దారిలో ప్రయాణం నరకప్రాయమే..**

**ఇక్కడ డ్యూటీ ట్రాఫిక్ పోలీసులకు శిరోభారమే.**

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో సూరారం మెయిన్ రోడ్డు ప్రధాన మైన రహదారి. కానీ సూరారం రహదారి పై ప్రయాణం చేయాలంటే అంటే సుక్కలు చూడాలిసిందే.ఇరుకు రోడ్డు.. ఆపై నాలా నిర్మాణం సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి కాకపోవడం కావడంతో పెరిగిన వాహనాల రద్దీ ప్రజలు నరక యాతన పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో ఇది ప్రధానమైన రహదారి ఇది. గత సంవత్సరం నుండి ఏదోఒక నాలా పనుల పేరుతో నిర్మాణం పనులు తాఫిగా ప్రశాంతంగా అధికారులు చేసుకుంటూ ఉంటున్నారు. సూరారం రహదారి పై ప్రయాణం అంటే పగలు రాత్రి అని తేడా లేకుండా ఈ రోడ్డు పై ప్రయాణం చేసేవారికి చుక్కలు చూడాల్సిందే.....ఇరుకైన రోడ్డుపై వాహనదారులు అనునిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా రద్దీ వేళల్లో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. కనీసం పాదాచారులు సైతం నడవలేని దుస్థితి నెలకొన్నది. ఇందుకు సంబంధించి వివరా ల్లోకి వెళితే.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని సూరారం మెయిన్ రోడ్డు పై ఉదయం, సాయంత్రం, రాత్రి, అనే తేడా లేకుండా నిత్యం ట్రాఫిక్ జాం తో ప్రజలు వాహన దారులు ప్రజలు అందరు ఇబ్బందులు పడుతున్నారు. ఒకపక్క నాలా నిర్మాణం ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కు అన్న చందంగా తయారయ్యింది.ఒకవైపు హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద నియోజకవర్గం లో ప్రధాన రహదారిఇది మరొక వైపు పాలు అమ్మిన పూలు అమ్మిన గొప్పోన్ని అయిన అని చెప్పే మాజీ మంత్రి మల్లారెడ్డి సొంత దవాఖాన ముందే ఉండే రహదారి ఇది. ఎల్లవేళలా ట్రాఫిక్ జాం తో ఉండే ఈ సూరారం మెయిన్ రోడ్డు కు ట్రాఫిక్ జాం సమస్యకు పరిష్కారం మాత్రం చూపించ లేకపోతున్నారు.నిత్యం ప్రైవేటు కంపెనీలకు చెందిన వాహనాలు మాజీ మంత్రి మల్లారెడ్డి కి చెందిన ప్రైవేట్ కాలేజీ కి చెందిన బస్సులు తో పాటు ఇతర ప్రైవేటు కళాశాలల బస్సులు ఇతర వాహనాలతో ఉదయం, సాయంత్రం ఎప్పుడు రాద్దిగా ఉంటుంది ఈ రోడ్డు. కట్ట మైసమ్మ దేవాలయం నుండి సూరారం సిగ్నల్ దాటాలంటే కనీసం గంట అయిన పట్టాలాసిందే. 10 నిమిషాలు పట్టే దూరం కు గంటల సమయం పడుతుంది.దీనికితోడు వందల సంఖ్యలో ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు ఇదే రూట్లో ప్రయాణిస్తుండటంతో వాహనదారులు తీవ్రఇబ్బందులు పడుతు న్నారు. ప్రధానంగా ఉదయం, సాయంత్రం పాదచారులు సైతం కాలుకదపలేని దుస్థితి నెలకొందని పలువురు వాపోతున్నారు. వారాంతపు సంతతో సమస్య తీవ్రంమరోవైపు రోడ్డంతా గుంతలమయంగా మారగా కనీసం ప్యాచ్ వర్క్ పనులు చేయిం చకపోవడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ప్రతి సోమవారం కురుమ వాడ వద్ద వారాంతపు సంత జరుగుతున్న సమయంలో సమస్య మరింత జఠిలంగా మారుతున్నది. అసలే ఇరుకు రోడ్డు, ఆపై రోడ్డుపై కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేయడంతో రాకపోకలకు వాహనదారులు గంటల తరబడి వేచిఉండాల్సిన దుస్థితి. మరో వైపు ఈ రహదారిని 100 ఫీట్ల మేర విస్తరించాలని గతంలోనే హెచ్ఎండీఏ నిర్ణ యించినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారం భించకపోవడంతో ట్రాఫిక్ సమస్య తీవ్ర రూపం దాల్చింది. ఇప్పటికైనా హెచ్ఎండీఏ అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించాలని సూరారం వాసులు, వాహ నదారులు కోరుతున్నారు. కుత్బుల్లాపూర్:అసలే వందలాది వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా వుండే రోడ్డు అది....ఆపై అదే రోడ్డుపై నత్తనడకన సాగుతున్న పైప్ లైన్ నిర్మాణ పనులు... ఇక చెప్పేదేముంది ఆ రోడ్డు వాహనదారులకు దాటలేని పద్మవ్యూహంలా మారింది. ఆ రోడ్డుగుండా ప్రయాణం నరకప్రాయంగా మారింది. ఇక తప్పనిసరి పరిస్థితిలో ప్రతీరోజు అదే రోడ్డుగుండా రాకపోకలు సాగించేవారైతే "అమ్మో సూరారం రోడ్డ" అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎందుకంటే ఈ రోడ్డు ఎల్లవేళలా ఎదో ఒక పైప్లైన్ నిర్మాణ పనులు జరుతూనే ఉంటాయి... కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచి వాహనదారులు ఇబ్బందిపడుతూనే వుంటారు..సంవత్సరం నుండి ఇదే పరిస్థితి...:బాలానగర్ నుండి నర్సాపూర్ వెళ్ళే ప్రధాన రహదారిలో సూరారం చౌరస్తాలో సుమారు సంవత్సరం నుండి పైప్ లైన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.దీంతో ఈ రోడ్డు గుండా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల జోనల్ కమిషనర్, ట్రాఫిక్ ఏసిపి, పోలీసు ఉన్నతాధికారులు రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి వెళ్లినా పైప్ లైన్ నిర్మాణ పనులు మాత్రం వేగంగా సాగడం లేదని సామాజిక, పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సూరారం చౌరస్తా లో ట్రాఫిక్ సమస్య తో ఉద్యోగాలకు వెళ్లేవారు, విద్యార్థులు, కళాశాలల చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు.నిర్లక్ష్యంతో పనులు ఆలస్యం అవుతున్నాయని అధికారులు చర్యలు చేపట్టి ప్రయాణికులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.అనునిత్యం ఇదే తీరు..ఎందుకో ఏమో గాని ప్రతీ ఏటా వర్షాకాల సమిపించే రోజుల్లో సూరారం చౌరస్తా సమీపంలో పైప్ లైన్ మరమ్మతులు జరగడం తద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు తలేత్తటం పరిపాటిగా మారిందని చెప్పవచ్చు.ప్రతీసంవత్సరం ఏదో ఒక చోట రోడ్డు ఇటు వైపో అటువైపో మరమ్మతు పనులు చేస్తూనే వుంటారు. దీంతో సాయిబాబా చౌరస్తా నుండి మల్లారెడ్డి హాస్పిటల్ వరకు ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇక ఇక్కడ విధులు నిర్వహించడం ట్రాఫిక్ పోలీసులకు తలనొప్పిగా మారిందనిచెప్పవచ్చు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ డ్రైనేజ్ పైప్ లైన్ పనులు త్వరగా పూర్తి చేసేలా ప్రభుత్వ ఉన్నతాధికారులు కాంట్రాక్టర్ కు దిశా నిర్దేశం చేయాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ .**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆలంపల్లి వార్డులో స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ఇంటింటి సర్వే తీరును క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ పరిశీలించారు. ఎన్యూమరేషన్ ఫారాలు బిఎల్ఓ ప్రతి ఇంటికి తిరిగి అందించాలని కలెక్టర్ తెలిపారు.18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.ఇలాంటి పొరపాట్లు లేకుండా సర్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన బిఎల్ఓ లకు సూచించారు. ఎన్యూమరేషన్ ఫారంలో తప్పులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత బిఎల్ఓ లదేనని కలెక్టర్ తెలిపారు.ప్రజలు కూడాఈ కార్యక్రమంలో భాగస్వాములై తమ వివరాలను సరిచూసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కొత్తగడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం సంబంధించిన వంటకాలను పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని అధికారుల సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా తరగతిలో బోధన విధానాన్ని, హాజరు శాతాన్ని పరిశీలించారు. కలెక్టర్ తో పాటు అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ సచిన్ బసవరాజ్ గుంటూరు, జిల్లా రెవెన్యూ అధికారి స్వర్ణలత, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, ప్రధానోపాధ్యాయులు వీరకాంతం తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతే లక్ష్యం

**ఆర్టీఐ చట్టం అమలుకు కలెక్టర్‌కు వినతి**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శనివారం నాడు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్, అధ్యక్షులు డా. చంటి ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సూర స్రవంతి ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం--2005 (ఆర్టీఐ)ను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు.ప్రజలకు అవసరమైన సమాచారాన్ని చట్టబద్ధంగా, సకాలంలో అందించడంతో పాటు ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందేలా అధికారులుచర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సానుకూలంగా స్పందించి, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు సత్వర సేవలు అందేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఐ వికారాబాద్ జిల్లా కార్యవర్గ గౌరవ సభ్యులు మహమ్మద్ గౌస్, గుజ్జరి మహేందర్, దుర్గం చెరువు గోపాల్, పాత్లోత్ పెంట్యా, కొండనోళ్ల నరేష్, మోతే అశోక్, మర్పల్లి ప్రభాకర్, బీజే గోరెప్ప, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.పారదర్శక పాలన -- ప్రజల హక్కుల పరిరక్షణ -- సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన అమలే మా లక్ష్యం అని కమిటీ ప్రతినిధులు తెలిపారు.



# ఆనాటి ప్రభుత్వానికీ -- నేటి ప్రభుత్వానికీ ప్రజలు తేడా గమనించాలి





**- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**తాండూరు, జూన్ 27 :**

ఆనాటి ప్రభుత్వానికీ -- నేటి ప్రభుత్వానికీ ప్రజలు తేడా గమనించాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం తాండూరు పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో తాండూరు పట్టణంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ర్యాండమైజేషన్ విధానం ద్వారా నిర్వహిస్తున్న డ్రా కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు పట్టణంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మొత్తం 8,333 దరఖాస్తులు రాగా, అందులో 581 ఇళ్లు అందుబాటులో ఉన్నాయి, అర్హుల ఎంపికలో పూర్తిగా పారదర్శకత, న్యాయం ఉండాలన్న ఉద్దేశంతో ర్యాండమైజేషన్ విధానాన్ని అమలు చేస్తున్నాం అని అన్నారు.గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రజా సేవ కోసం కాకుండా కొందరికి ఆదాయ మార్గాలుగా మారాయన్నారు. ప్రజల అవసరాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన పరిస్థితులు గతంలో కనిపించాయని తెలిపారు. సంక్షేమ పథకాల లక్ష్యం ప్రజలకు మేలు చేయడం కాకుండా, వాటి ద్వారా లాభం పొందడం అనే ఆలోచనకు ప్రాధాన్యం ఇచ్చా0 అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమాన్ని కొందరికి కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలనే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు. తాండూరు నియోజకవర్గ గ్రామీణ ప్రాంతంలో ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, వాటి నిర్మాణం వేగంగా కొనసాగుతోంది , ఇళ్లు పొందిన లబ్ధిదారులు "ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా మాకు ఇల్లు వచ్చింది" అని చెప్పడం ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనం అన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకత్వం అధికారంలో ఉన్నప్పుడే నిజమైన ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో ప్రజలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ర్యాండమైజేషన్ విధానాన్ని అమలు చేస్తున్నాం అన్నారు. నిజమైన అర్హులకు ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఇళ్లు అందించాలన్నదే ఈ విధానం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. గతంలో జరిగినట్లుగా సంక్షేమ పథకాలు కమిషన్లకు గురికాకూడదని ప్రజలు కోరుతున్నారని వివరించారు. దళిత బంధు" వంటి పథకాలను కూడా గతంలో కమిషన్లకు అమ్ముకున్నారని ప్రజల్లో అభిప్రాయం ఉందన్నారు. ఇకపై పారదర్శకత, నిజాయితీ, అవినీతి రహిత పాలనతో ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ ఒక ఆదర్శంగా నిలుస్తుందని నాకు పూర్తి నమ్మకం ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి , అడిషనల్ కలెక్టర్ లు ఉమాశంకర్ ప్రసాద్ , వెంకట చారి , మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు , పిడి హౌసింగ్ దశరథ్ సింగ్ , మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి, అధికారులు, సానిక కౌన్సిలర్లు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఓల్డ్ నేరేడ్మెట్‌లో ఓటరు వివరాల పరిశీలన

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

ఓల్డ్ నేరేడ్మెట్ డివిజన్ పరిధిలోని బూత్ నంబర్లు 141, 142, 143, 144లలో = ప్రక్రియలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించారు.అర్హులైన ప్రతి ఓటరికి అవగాహన కల్పిస్తూ, ఓటరు జాబితాలో వారి పేర్లు కొనసాగేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించారు. ఒక్క నిజమైన ఓటు కూడా తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు గంగాధరి కృష్ణ, పగిడిపల్లి శ్రీనివాస్, ఎలిమిలి జ్ఞానేశ్వర్‌తో పాటు దీూూ సాయికుమార్, సునీత, ఏవీ లక్ష్మీపతి, కిషోర్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.



## నేరేడ్మెట్ రైల్వే గేట్ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి: సీపీఎం డిమాండ్

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

నేరేడ్మెట్ రైల్వే గేట్ వద్ద పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా వెంటనే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలని సీపీఎం మల్కాజిగిరి మండల కమిటీ డిమాండ్ చేసింది.ఈ మేరకు సీపీఎం ఆధ్వర్యంలో రైల్వే గేట్ వద్ద వాహనదారుల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. నేరేడ్మెట్ రైల్వే గేట్ ద్వారా ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో గూడ్స్ రైళ్లు రాకపోకలు సాగిస్తుండటంతో తరచూ గేట్ మూసివేయాల్సి వస్తోందని, దీంతో వేలాది మంది వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రజలతో పాటు అత్యవసర పరిస్థితుల్లో వెళ్లే అంబులెన్సులు సైతం ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నాయని, ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలోనే అండర్ బ్రిడ్జికి అనుమతులు, నిధుల కేటాయింపులపై ప్రకటనలు వచ్చినప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. వెంటనే రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ప్రజల సహకారంతో ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నారాయణ రెడ్డి, కృపాసాగర్, చిందం హరి, సూర్యకుమార్, మండల కార్యదర్శి గుంటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## రామప్రభు ఆధ్వర్యంలో 9వ శనివారం మహా అన్నదానం, ఉచిత మెగా మెడికల్ క్యాంప్..

### రామప్రభు సామాజిక సేవలకు ప్రజలనుండి విశేష స్పందన , అభినందనలు..

**మియాపూర్ నీలగిరి వార్త ..**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో 9వ శనివారం మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. అదే సందర్భంగా సంయుక్తంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్ ఎఫ్ సి ఐ కాలనీలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ హెల్త్ చెకప్ క్యాంప్ కూడా విజయవంతంగా నిర్వహించడం జరిగింది."అన్నదానం మహాదానం -- ఆరోగ్యమే మహాభాగ్యం" అనే లక్ష్యంతో నిర్వహించిన ఈ రెండు సేవా కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ, స్పందన లభించింది. మహా అన్నదానంలో వందలాది మంది నిరుపేదలు, కార్మికులు, వృద్ధులు, మహిళలు, స్థానిక ప్రజలు అన్నప్రసాదం స్వీకరించగా, ఉచిత మెడికల్ క్యాంప్‌లో వందలాది మంది ఆరోగ్య పరీక్షలు చేయించుకుని నిపుణులైన వైద్యుల సలహాలు పొందారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం, ప్రజల సంక్షేమం మరియు సమాజ సేవే తన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాండు,రవి, శ్రీరాములు, సోమేశ్వర్, దయాకర్,వేణు,సాయి, శ్రీనివాస్ శ్రీరామ్,తేజ, రాంచరణ్ ఏఆర్పీ టీమ్ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు, వైద్య బృందం, సామాజిక కార్యకర్తలు, యువ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్..






### ప్రజా షెల్టర్స్, మియాపూర్‌లో 400 మందికి పైగా ఉచిత వైద్య సేవలు మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సౌజన్యంతో

**మియాపూర్ నీలగిరి వార్త ..**

సమాజ సేవే లక్ష్యంగా నిరంతరం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ప్రజా షెల్టర్స్ కమిటీ హాల్, మియాపూర్ మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ , చైర్మన్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ వి. జగదీశ్వర్ గౌడ్ మరియు వారి తనయుడు వైభవ్ కృష్ణ లు పాల్గొన్నారు. సామాజిక సేవ పట్ల అంకితభావంతో ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావాలనే సంకల్పంతో పనిచేస్తున్న యలమంచి ఉదయ్ కిరణ్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ విశేష సేవలందిస్తున్నారు. తన సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మన్ననలు పొందడమే కాకుండా, పలు ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డులు అందుకుని తెలంగాణకు, మియాపూర్‌కు గర్వకారణంగా నిలిచారు.యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, ఆరోగ్యం, యువజన అభివృద్ధి, సామాజిక సంక్షేమం వంటి అనేక రంగాల్లో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, జ్యామింత్రి బాక్సుల పంపిణీ, వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు, ఉచిత తాగునీటి పంపిణీ, వృద్ధాశ్రమాల్లో పండ్ల పంపిణీ, ఉచిత మెగా మెడికల్ క్యాంపులు, వైద్య పరీక్షలు, మందుల పంపిణీ, అనాథాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు, క్రీడా రంగం అభివృద్ధి,వికలాంగులకు అవసరమైన సామగ్రి, విద్యా సహాయం, యువతకు క్రీడా సామగ్రి, అవార్డుల పంపిణీ, వాలీబాల్, కేరమ్ బోర్డుల పంపిణీ, ఉచిత కంటి పరీక్షల శిబిరాలు, పేద విద్యార్థులకు ఫీజు సహాయం, మహిళా దినోత్సవ వేడుకలు, గ్రేస్ అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమాలు, జీహెచ్ఎంసీ కార్మికులకు ఫుడ్ డ్రైవ్, సమ్మర్ కూలింగ్ స్టేషన్ల ఏర్పాటు, అలాగే అనుబంధ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ సమాజంలో విశేష గుర్తింపు పొందుతోంది.ఈ ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు మియాపూర్‌కే పరిమితం కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ప్రజల ప్రశంసలు అందుకుంటూ, సామాజిక బాధ్యత, మానవతా విలువలు, ప్రజా సంక్షేమానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.ఈ సందర్భంగా ముఖ్య అతిథి వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం గొప్ప సేవా కార్యక్రమమని, యలమంచి ఉదయ్ కిరణ్ సామాజిక సేవలో ముందుండటం అభినందనీయమని పేర్కొన్నారు.ఉదయ్ కిరణ్ తనకి అత్యంత సన్నిహితుడు,హృదయానికి దగ్గరైన వ్యక్తి,యువకుడు ఇలాంటి వాళ్ళు సమాజానికి ఎంతో అవసరం అని తెలిపారు.ఉదయ్ చేస్తున్న అన్ని కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తున్నాయని,చాలా మంది యువతకి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు ,యువ శక్తి ని ప్రోత్సహించడం మనందరికీ బాధ్యత అని,ఇలాంటి గొప్ప కార్యక్రమాలని చేపడుతున్న వ్యక్తికి అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య సేవలకు దూరమవుతున్న పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం గొప్ప మానవతా సేవ అని కొనియాడారు. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స అందించేందుకు ఇలాంటి మెగా మెడికల్ క్యాంపులు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత విస్తృతంగా ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.అనంతరం యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, "మియాపూర్ డివిజన్ ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం. ఈ మెగా మెడికల్ క్యాంప్ ద్వారా వందలాది మందికి అవసరమైన వైద్య సేవలు అందించగలిగినందుకు ఎంతో సంతోషంగా ఉంది. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాము. మా సేవా కార్యక్రమాలకు సహకరిస్తూ, ప్రోత్సహిస్తున్న ముఖ్య అతిథులు, వైద్యులు, వాలంటీర్లు, కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు మరియు ప్రతి ఒక్కరికీ మా ట్రస్ట్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు" అని తెలిపారు.అలాగే మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ యాజమాన్యానికి ఉచిత వైద్య సేవలు, ఉచిత రవాణా సౌకర్యం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రజా షెల్టర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శంకర్, రెడ్డమ్మ, గోపాలకృష్ణ, శ్రీను, శ్రీనివాస్,సుబ్బ రాయుడు,విజయ్ ,వెంకట్ మరియు రామకృష్ణ ల కి తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ మెగా మెడికల్ క్యాంపులో సుమారు 400 మందికి పైగా ప్రజలు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, నిపుణులైన వైద్యుల సలహాలు, అవసరమైన మందులు మరియు ఆరోగ్య మార్గదర్శకాలను ఉచితంగా పొందారు.ఈ కార్యక్రమంలో వీరమల్ల వీరేందర్ గౌడ్,నడిమింటి కృష్ణ,పట్వారీ శశిధర్ , రావిపాటి వెంకటేశ్వర్లు, ,గోవర్ధన్, డి.సాంబశి వరావు,రాజు,రాజన్,శ్రీహరి,మూర్తి,భరత్, బాబ్జీ,సత్యనారాయణ,సత్య రెడ్డి,పద్మిని,శ్రీకాంత్,శరత్,నాని,సాంబయ్య ,అశోక్,మధు,ఉదయ్,శ్రీరామ్,కార్తీక్,విజయభాస్కర్, నరేందర్ రెడ్డి, పద్మ, సాయి కృష్ణ, మోహన్ రెడ్డి, ఎంసీ రెడ్డి, కృష్ణ, షా, కేవీ రావు, శేఖర్, నవ్యశ్రీ, శ్రీనివాసులు, సత్యనారాయణ, రాజేష్, కార్తిక్, దినేష్, గిరి, సీహెచ్ సాంబయ్య, బాలమురళి, నవీన్, సాధన, తాండ్ర రామచంద్ర గౌడ్, వెంకటేష్, శివ ముదిరాజ్, ప్రవీణ్, నాగసాయి, వినోద్, వంశీ చౌదరి, వాసు కామినేని, సాయి నిఖిల్, రత్నచారి, మధు, శరత్, రాధాకృష్ణ, శివప్రసాద్, సర్దార్, కర్రి నాని, అశోక్, ఇరాన్ జగన్ రామస్వామి, కిరణ్, బండి రామకృష్ణ, సురేష్, సంజయ్, ధనరాజ్, ప్రశాంత్, సల్మాన్, ఆసిఫ్, కరీం, మణిక్, శేఖర్, ప్రసాద్, రఘు, వలభనేని నరసింహారావు, ప్రకాష్, సత్య, శేషగిరిరావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహప్రవేశాలలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్





**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**కోటిపల్లి మండలం**

కోట్ పల్లి మండలం లోని కంకణాల పల్లి, కరీంపూర్ గేట్, మోత్కుపల్లి, బార్వాద్ గ్రామాలలో ఈరోజు జరిగిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్.

**పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు. అభివృద్ధి కార్యక్రమాల వివరాలు..**

కంకణాలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయితీ భవనం ప్రారంభోత్సవం కంకణాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు తలారి అనిత అంజన్న నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం. మోత్కుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు లావణ్య విలాస్ రెడ్డి, రజిత బక్కయ్య, పుష్పలత కృష్ణ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం. బార్వాద్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు బాలామణి చంద్రయ్య, లావణ్య అంజయ్య, భ్రమరాంబ రవి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం.

బార్వాద్ గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభోత్సవం.

**ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ....**

గత శాసనసభ ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నాను. వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం. గత ప్రభుత్వం పదేళ్ళ పాలనలో వికారాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడింది.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సహకారం, నేను అసెంబ్లీ స్పీకర్ హోదాలో ఉండడంతో వికారాబాద్ నియోజకవర్గానికి నిధులు పెద్ద ఎత్తున వస్తున్నాయి.ప్రతి గ్రామంలో గల్లిగల్లికి యాభై లక్షలతో సిసి రోడ్లు వేయించాను.650 కోట్లతో ఆర్ బి, పంచాయతీ రాజ్ రోడ్లు వేయిస్తున్నాం. మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరంటు, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ బీమా పథకాలు అమలవుతున్నాయి. రైతులకు పెద్ద ఎత్తున రుణమాఫీ అయ్యింది.గత ప్రభుత్వం పదేళ్ళలో డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఒక్కటి రాలేదు, కానీ ఇప్పుడు మన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరై, నిర్మాణం పూర్తయి గృహప్రవేశాలు కూడా జరుగుతున్నాయి. ఇల్లు లేని పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాను.స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి. అనాథ పిల్లల కోసం కేజివిబి స్కూళ్ళను ప్రారంభించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నారు.ప్రతి నియోజకవర్గంలో 200 కోట్లతో 25 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నారు. మన వికారాబాద్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం ప్రారంభం అయింది.అదేవిధంగా ప్రతి మండల కేంద్రంలో పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తారు.ఇప్పటికే మన మర్పల్లి మండలానికి స్కూల్ మంజూరు అయింది.విద్యా సంస్థలలో అవసరమైన మౌళిక వసతులు ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరు చేయిస్తున్నాను.విద్య తోనే యువత అభివృద్ధి చెందుతుంది. దానితో పాటు రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుంది.విద్యార్థులు డ్రగ్స్ వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలి.ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకాలు అందుతున్నాయి.

## వైఎస్సార్‌సీపీ హయాంలోనే కాపులకు సముచిత గౌరవం తోట రామకృష్ణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే కాపులకు అత్యధిక ప్రాధాన్యత లభించిందని, ఆ పార్టీ కాపులకు పెద్దపీట వేసిందని వైసిపి రాష్ట్ర కార్యదర్శి, కాపు జేఏసీ నేత తోట రామకృష్ణ స్పష్టం చేశారు. కొవ్వూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొవ్వూరు నియోజకవర్గంలో ఏఎంసీ చైర్మన్ సహా ఆరు నామినేటెడ్ పదవులు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, ద్వారకా తిరుమల దేవస్థాన డైరెక్టర్ వంటి ఉన్నత పదవులను తమ పార్టీ కాపులకు కల్పించిందని గుర్తు చేశారు.తాను నిమ్మల రామానాయుడు చేసిన వ్యాఖ్యలనే తప్పుపట్టానని, కాపులను ఉద్దేశించి కాదని స్పష్టం చేశారు. ఏ పార్టీలో ఉన్నప్పటికీ కాపుల అభ్యున్నతే తన లక్ష్యమని, కాపు జేఏసీ నేతగా రిజర్వేషన్ల కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీ నెలకు 1500 రూపాయల ఆర్థిక సాయం అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. గతంలో జక్కంపూడి రాజా సమక్షంలో కాపుల సమస్యలను పరిష్కరించుకున్నామని పేర్కొన్నరు, కూటమిలో ఉన్న నాయకులు పార్టీలకు అతీతంగా కాపుల సంక్షేమం కోసం, వారి హక్కుల కోసం పోరాడాలని సూచించారు. 2014లో కాపులకు 5 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినా, కేంద్రం నుంచి ఆమోదం పొందలేదని, కూటమిలో భాగస్వాములుగా ఉన్న నేతలు దానిని అమలు చేయించే దిశగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి కాపు నాయకులు చిట్టూరి అన్నవరం,ఇంటి వీర్రాజు,నామన ప్రకాశరావు బోడపాటి హనుమంతరావు పాల్గొన్నారు.



## ఈ నెల 29న ఘనంగా బ్రహ్మకుమారిస్ ఓంశాంతి నూతన భవన ప్రారంభోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం కొవ్వూరు శాఖ ఆధ్వర్యంలో కొవ్వూరు బస్టాండ్ దగ్గర పశువుల ఆస్పత్రి ఎదుర వీధిలో నిర్మించిన నూతన భవనం ఓం శాంతి భవనం ప్రారంభోత్సవం ఈనెల 29న ఘనంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలియజేశారు. ఈ ప్రారంభవ వేడుకలకు ఈనెల 29వ సోమవారం రోజున బ్రహ్మకుమారిస్ ముఖ్య కేంద్రమైన ఆబూ రాజ్ నుండి రాజయోగిని, మహా తపస్విని బ్రహ్మకుమారి ఉషా దీదీ విచ్చేయుచున్నారు. ఈ ప్రారంభోత్సవము నాకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి , శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు తదితర పుర ప్రముఖులు పాల్గొంటారు. అని ఈ భవనాన్ని సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారని అనంతరం యువరాజ్ ఫంక్షన్ హాల్ లో బ్రహ్మకుమారిస్ ప్రత్యేక కార్యక్రమం ఉంటాయని సాయంత్రం 6 గంటలకు స్థానిక ప్రజలందరికీ కోసం ఉషాదీదీ ప్రత్యేక ఉపన్యాసం జరుగుతుందని "ఆధ్యాత్మిక జ్ఞానంతో ఆనందమయ జీవితం" అను అంశం అత్యద్భుతమైన ఆధ్యాత్మిక ప్రవచనం కలదు. అని అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించాలని తెలియజేశారు కనుక కొవ్వూరు పట్టణ చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ ఈ అమూల్యమైన సందేశం విని తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము. అని ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 1500 మంది బ్రహ్మకుమారి సభ్యులు



పాల్గొంటారని పట్టణ శాఖ నిర్వాహకురాలు బ్రహ్మకుమారి రాజేశ్వరి అన్నారు. ఈ నూతన భవనంలో రాజయోగ శిక్షణ శిబిరములు జూన్ 30, జూలై 1 ,2 తేదీలలో ఉదయం మరియు సాయంత్రం 6:30 నుండి 8 గంటల వరకు జరుగుతాయని ఈ యోగా శిక్షణ కార్యక్రమాలు ప్రజలు వినియోగించుకోవాలని నిర్వాహకులు తెలియజేశారు. తాడేపల్లిగూడెం శాఖ నిర్వాహకులు రమాదేవి , భీమవరం శాఖ నిర్వాహకులు రేవతి , మహబూబాబాద్ శాఖ నిర్వహకురాలు సుజాత ధవలేశ్వరం శాఖ నిర్వాహకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్మవాడలో రూ.21.50 లక్షల సీసీ రోడ్డు, పైప్ డ్రైన్ పనులకు శంకుస్థాపన





**కరీంనగర్ జూన్ 27నీలగిరి వార్త ప్రతినిది**

కరీంనగర్ నగరపాలక సంస్థ 48వ డివిజన్ కుర్మవాడలో రూ.21.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, పైప్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. మున్సిపల్ సాధారణ నిధులతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయా లు కల్పించడమే లక్ష్యంగా నగరంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వారు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కర్రె పద్మ-అనిల్, 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి-ప్రకాష్, 47వ డివిజన్ కార్పొరేటర్ గాజ రామ-శివరాం, 22వ డివిజన్ కార్పొరేటర్ బండ రమణారెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విమర్శలు మానీ నియోజకవర్గ అభివృధి పై దృష్టి పెట్టండి..ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి

**మంత్రాలయం,జూన్ 27 (నీలగిరి వార్త)**

కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం రాంపురం గ్రామంలో వైసీపీ ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యక్తిగత విమర్శల కంటే రాష్ట్ర అభివృద్ధిపై,అలాగే మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి పెట్టాలని వారు సూచించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి డిమాండ్ చేశారు.రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, ఆర్డీఎస్ పులికనుమ ప్రాజెక్టు పనులు పూర్తి చేసి మంత్రాలయం నియోజకవర్గానికి సాగునీరు అందించాలని కోరారు.వర్షాభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అవసరమైతే కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.2029లో వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమని, తాను మళ్ళీ ఐదో సారి కూడా నేను ఎమ్మెల్యేగా గెలుస్తానని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.అన్ని వర్గాల ప్రజలు తనకు అండగా ఉన్నారని,ప్రజాస్వామ్యబద్ధంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు రాంపురం రెడ్డి సోదరుల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఆర్ఆర్ కళాశాలలో అన్న అక్క ఇంటర్న్షిప్ ఏఐ, డిజిటల్ లెర్నింగ్ శిక్షణ ముగింపు

**కరీంనగర్ జూన్ 27నీలగిరి వార్త ప్రతినిది**

కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'అన్న అక్క మెంటార్షిప్' టీచింగ్ ఇంటర్న్షిప్ కార్యక్రమంలో భాగంగా నాలుగు రోజుల పాటు జరిగిన ఏఐ, డిజిటల్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమం ఘనంగా ముగిసింది. చివరి రోజు బీఎస్సీ బాటనీ, జువాలజీ, మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, ఫిషరీస్, క్రాప్ ప్రొడక్షన్ విద్యార్థులకు శిక్షణ అందించారు. ముగింపు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ, శిక్షణ పొందిన ఐదవ సెమిస్టర్ విద్యార్థులు తమకు కేటాయించిన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లెర్నింగ్ అంశాలపై మార్గదర్శ నం చేయాలని సూచించారు. శిక్షణలో ఏఐ టూల్స్, కోడింగ్, పైథాన్, కంప్యూటేషనల్ థింకింగ్, ఆర్డినో బోర్డు, ఎమర్జింగ్ టెక్నాలజీస్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు శిక్షణ పొందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో 30 గంటలపాటు విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు నోడల్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి. నితిన్, వివిధ విభాగాలాధిపతులు,




అధ్యాపకులు, శిక్షకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో పిలుపు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, నెం.54 కొవ్వూరు (ఎస్సీ) శాసనసభ నియోజకవర్గంలో ఆదివారం, జూన్ 28న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (సర్ )లో భాగంగా ప్రత్యేక ప్రచార దినాన్ని (స్పెషల్ కాంపెయిన్ డే ) నిర్వహిస్తున్నట్లు కొవ్వూరు నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి కె. ఆనందరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని ఓటర్లందరూ తమ ఓటరు వివరాలను సరిచూసుకోవాలని ఆయన సూచించారు. ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారం తో పాటు, ప్రస్తుత పాస్‌పోర్ట్ సైజు కలర్ ఫోటో మరియు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను తీసుకుని తమ సంబంధిత పోలింగ్ స్టేషన్‌కు వెళ్లాలని తెలిపారు. అక్కడ అందుబాటులో ఉండే బూత్ లెవల్ ఆఫీసర్ కు ఈ పత్రాలను అందజేయాలని సూచించారు.ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకోవడం ద్వారా ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## కాళేశ్వరం నీటితో ఎల్ఎండీని నింపాలి: ఎమ్మెల్యే గంగుల

**కరీంనగర్ జూన్ 27నీలగిరి వార్త ప్రతినిది**

కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని ఎత్తిపోసి ఎల్ఎండీ జలాశయాన్ని వెంటనే నింపాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్ఎండీ జలాశయంలో నీటి మట్టం అడుగంటడంతో బీఆర్ఎస్ శ్రేణులు శనివారం వినూత్న నిరసన చేపట్టగా, గంగుల కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు సమయంలో ప్రజలను ఆదుకునేదే కాళేశ్వరం ప్రాజెక్టు అని, బీఆర్ఎస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో ప్రాజెక్టును పూర్తి చేసి సాగు, తాగునీరు అందించిందన్నారు. ప్రస్తుతం ఎల్ఎండీ లో కేవలం ఐదున్నర టీఎంసీల నీరు మాత్రమే ఉండటంతో కరీంనగర్ ప్రజలకు తాగునీరు, రైతుల కు సాగునీటి సమస్యలు తలెత్తే ప్రమా దం ఉందన్నారు. మేడిగడ్డ మరమ్మతులు చేపట్టి, కన్నెపల్లి మోటార్లను ఆన్ చేసి మిడ్‌మానేరు, ఎల్ఎండీ జలాశయాలను నింపాలని కోరారు. ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని, లేకపోతే బీఆర్ఎ స్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# భాజపా ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు కోవా లక్ష్మణ్ ను .

జిల్లా పర్యటనలో భాగంగా శాలువాతో సత్కరించి స్వాగతం పలికిన.

వరంగల్ జిల్లా బిజెపి పార్టీ శ్రేణులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శనివారం భారతీయ జనతా పార్టీ ఓబీసీ మూర్చ జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు పార్లమెంట్ బోర్డు మెంబర్ డాక్టర్ కోవ లక్ష్మణ్ 29వ తేదీ సోమవారం నాడువరంగల్ జిల్లా లో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ పర్యటన సందర్భంగా పర్యటన సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష సమావేశానికి హాజరైన. తరువాత వరంగల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బైరి నాగరాజు నివాసానికి విచ్చేసి భోజనం చేశారు వీరి వెంట భారతీయ జనతా పార్టీ శ్రేణులు అందరూ పాల్గొన్నారు.



# ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ ప్రవేశాలు షురూ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన డిగ్రీ మొదటి సంవత్సరం బి.ఏ., బి.కాం., బి.ఎస్సి. ప్రవేశాల ప్రక్రియ శనివారం అధికారికంగా ప్రారంభమైంది.తెలంగాణ రాష్ట్ర డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాల విధానంలో మొదటి, రెండవ, మూడవ దశల కేటాయింపుల ద్వారా సీట్లు పొందిన విద్యార్థులు శనివారం నుంచి కళాశాలలో ప్రత్యక్ష ప్రవేశాలు పొందుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రవేశాల ప్రక్రియను ప్రారంభించి, ఎంపికైన విద్యార్థులకు ప్రవేశ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ, కళాశాలలో మొత్తం 1,770 డిగ్రీ సీట్లు అందుబాటులో ఉన్నాయని, జులై 4 వరకు ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థులు తమకు కేటాయించిన తేదీల్లో అన్ని ఒరిజినల్ విద్యార్హత ధ్రువపత్రాలతో కళాశాలకు హాజరై ప్రవేశ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, అధ్యాపకులు డాక్టర్ బిక్షపతి, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ రవీందర్, డాక్టర్ రమేష్, డాక్టర్ నాగయ్య, డాక్టర్ దేవేందర్, సూపర్డెంట్ ఎస్ పద్మావతి, వికాస్ తదితరులు పాల్గొన్నారు.




# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

మట్టేవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యూత్ పర్ సొసైటీ వరంగల్ మరియు మట్టేవాడ పోలీస్ సంయుక్త ఆధ్వర్యంల ఎంజీఎం హాస్పిటల్ సర్కిల్లో మత్తు పదార్థాల వ్యతిరేక ర్యాలీ, మానవహారం దాని అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మట్టేవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ వాలంటీలను ఉద్దేశించి మాట్లాడుతూ కొంతమంది యువత మాదకద్రవ్యాలకు బానిసలు అవుతున్నారని దీనివల్ల తమ ఆరోగ్యాన్ని కుటుంబ సభ్యుల మనోవేదన మరియు తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఈ విషయంపై యువతకు అవగాహన కలిగించడం అత్యవసరమని దీనికి పోలీస్ డిపార్ట్మెంట్ వారు మాదకద్రవ్య అక్రమ రవాణా అరికట్టడంలో చేస్తున్న కృషికి/ ప్రయత్నానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, సమాజం, ఎన్జీవోస్ ప్రతి పౌరుడు సహకరించాలని అన్నారు. అలాగే యూత్ ఫర్ సొసైటీ ఫౌండర్ కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు నో(చీశీ) చెప్పాలని. ఆరోగ్యకరమైన జీవితానికి ఎస్(వం) చెప్పాలని దీనిపై యూత్ ఫర్ సొసైటీ వాలంటీర్స్ నిరంతరం విద్యార్థులను చైతన్యం పరుస్తారని అన్నారు .ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మట్టేవాడ లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ పోలీసులు ఎన్ఎస్ఎస్ యూత్ ఫర్ సొసైటీ వాలంటీర్లు దేవిశ్రీప్రసాద్, సాత్విక్, విష్ణు, రుత్విక్, సాయ జయంత్ ప్రసాద్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





# లయన్స్ క్లబ్ స్పోర్ట్స్ వరంగల్ ఆధ్వర్యంలో.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాసూమ్ అలి విద్యార్థులకు నోట్ బుక్స్ ,పెన్నులు వితరణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాసూమ్ అలి విద్యార్థులకు లయన్స్ క్లబ్ డిస్టిక్ట్ చైర్ పర్సన్ వంగరి వేణుగోపాల్ పుట్టిన రోజు సందర్భములో నాలుగు వందలునోట్ బుక్స్,రొండు వందలు పెన్నులు జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్యా చేతులమీదుగా అందచేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మ జయబాలరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధి గా విచ్చేసిన లయన్స్ క్లబ్ ఇంటర్ నేషనల్లజిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ చంద్ర శేఖర్ ఆర్య మాట్లాడుతూ విధ్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగుతూ ఉన్నత చదువుకొని ఉన్నత స్థాయి లో ఉండాలని విధ్యార్థులను ప్రశ్నలు అడుగుతు ఉత్తేజ పూరిత మైన సందేశాన్ని అందచేశారు.వంగరి వేణుగోపాల్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలి అని వారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ చేస్తు వారు పాఠశాల పూర్వ విధ్యార్థి గా పాఠశాలకు చేస్తున్న సేవలను కొని యాడారు. ఈ సందర్భంగా వంగరి వేణు గోపాల్ మాట్లాడుతు పాఠశాల వసతుల విషయం లో తన శాయ శక్తుల కృషి చేస్తానని వేదిక నిర్మాణ విషయం లో ప్రయత్నం చేస్తామని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుభవం,ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని ఆనేక రకాలుగా పాఠశాల కు అడిగిన వెంటనె సేవలందీస్తున్న వంగరి వేణుగోపాల్ కు ఈ సందర్భంగా ధన్య వాదములు తెలిపారు. పాఠశాల పక్షాన



జిల్లా గవర్నర్ ను,వంగరి వేణుగోపాల్ రమణయ్య,ప్రవీణ్ లను సత్కరించారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ లయన్ రావుల రాజీవ్ భాను,లయన్స్ క్లబ్ స్పోర్ట్స్ అధ్యక్షులు లయన్ గుండేటి రమణయ్య ,సెక్రటరి లయన్ గురిశెట్టి ప్రవీణ్, ఉపాధ్యాయులు కావటి కనకయ్య,కలువల కమలాకర్, రంయ్యాల శ్రీధరా చార్యులు,కూస దేవేందర్,అల్లోజు కిషన్,సాయబోయిన మోహన్,ఆర్ భాష్కర్ ట్రైయినీ టీచర్లు విధ్యార్థిని విధ్యార్థులు పాల్గోన్నారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా పరకాల పట్టణాన్ని ఆధునికంగా తీర్చిదిద్దుతాం.





ప్రజా సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలి.

2027 డిసెంబర్ నాటికి ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలే మా లక్ష్యం.

పరకాల మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న.

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శనివారం పరకాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన పురపాలక సంఘం సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సమావేశంలో కౌన్సిలర్లు పలు అభివృద్ధి పనులతో పాటు వార్డుల్లో పారిశుధ్య నిర్వహణ, సిబ్బంది, తదితర అంశాలను గురించి మాట్లాడారు సభ్యులు ప్రస్థావించిన అంశాలు, పారిశుధ్య నిర్వహణ గురించి జవాన్లతో ఎమ్మెల్యే , కలెక్టర్ మాట్లాడి మెరుగైన సేవలను అందించేందుకు చేపట్టాల్సిన చర్యలు గురించి సూచించారు.ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా ప్రత్యేక కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. 2027డిసెంబర్ నాటికి పరకాల పట్టణంలో అన్నీ వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం అయ్యేవిధంగా కృషి చేస్తానని అన్నారు. స్లమ్ ఏరియాలో ఉన్నవారికి జీ ప్లస్ 2 విధానంలో ఇల్లు ఇచ్చేందుకు కృషి చేస్తానని, అక్కడ ఖాళీ చేసేవిధంగా ఇందుకు కౌన్సిలర్లు సహకరించాలని కోరారు. ప్రతి సిబ్బంది బయోమెట్రిక్ ద్వారా తప్పనిసరిగా హాజరు వేయాలన్నారు. పదిమంది కాంట్రాక్టు సిబ్బందిని తీసుకునేదుకు సీడీఎంఏ అనుమతితో తీసుకునేందుకు సభ్యుల తీర్మానంతో చేయనున్నట్లు తెలిపారు.వర్షాకాలం నేపథ్యంలో మురుగు నీరు, పారిశుధ్య నిర్వహణతో క్లీన్ గా వార్డులు ఉండేవిధంగా చేద్దామన్నారు.అందుకు మురుగు నీరు చివరి వరకూ వెళ్లేందుకు నిర్మాణం కోసం డీపీఆర్ తయారు చేసి మురుగు నీరు, డ్రైనేజీ సమస్యలు ఉన్న చోట్లా అధికారులు పరిశీలించాలి అని,పరకాల నగరాన్ని క్లీన్ సిటీగా చేయాలి అన్నారు. 15-20 రోజుల్లో పరకాలలోని అన్ని వార్డులను క్లీన్ చేసేందుకు తీర్మానం చేశారని,వాహనాల మరమ్మతులు ఎప్పటికప్పుడు చేయించాలని,ప్రతి నెల అన్నీ విభాగాల పనితీరుపై కమిషనర్ సమీక్ష చేయాలన్నారు. మున్సిపల్ కార్యాలయంపై సోలార్ పవర్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.ఎస్సి కాలనీలలో ఇంటి నెంబర్లు లేని నివాస గృహాలకు సంబంధిత ఇళ్లకు అనుమతి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేయాలని సూచించారు. మార్కెట్, బస్టాండ్ ప్రాంతంలో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని సభ్యులు తెలపడంతో ఎమ్మెల్యే స్పందిస్తూ వెంటనే టౌన్ ప్లానింగ్, పోలీస్ సమన్వయంతో ఎవరికీ ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టేందుకు అలాగే,మూడు స్వచ్ఛ ఆటోలు కొనుగోలు చేసేందుకు సభ్యులు ఆమోదించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ప్రతి వార్డు కు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా కావాలని, ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు.90 శాతం రెవెన్యూ వసూళ్లు సాధించే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల నివాసాలు కూల్చుతే ప్రభుత్వాన్నికి తగిన గుణపాఠం తప్పదు.

గుడిసె వాసుల జోలికొస్తే ప్రభుత్వ పతనం ఖాయం.

పేదలకు పట్టాలు,ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే వరకు పోరాటం ఆగదు.

వామపక్షాల భారీ నిరసన ప్రదర్శనలో సిపిఐ సిపిఎం ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని, జాన్ వెస్లీ,గాధగోని రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పేదలు నిలువ నీడ కోసం వేసుకున్న గుడిసెలను కూల్చివేసి తమ పబ్బం గడుపుతామంటే చూస్తూ ఊరుకోమని గత ప్రభుత్వాలకు పట్టిన గతే పటిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, మాస్ లైన్ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య హెచ్చరించారు .శనివారం వామపక్ష పార్టీల ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరుపేదలపై రాష్ట్ర ప్రభుత్వ దౌర్జన్యాన్ని గుడిసెల కూల్చివేతను నిరసిస్తూ స్థానిక ఏకశిలా పార్కు నుంచి భారీ నిరసన ప్రదర్శన అదాలత్ సెంటర్ వరకు చేరుకోగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎంసీపీఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, సిపిఐ సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శిలు కర్రే బిక్షపతి గాదె ప్రభాకర్ రెడ్డి అధ్యక్ష వర్గంగా నిరసన సభను నిర్వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన కూనంనేని సాంబశివరావు, జాన్ వెస్లీ, గాధగోని రవి, గుమ్మడి నరసయ్యలు మాట్లాడుతూ గత ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టి తాము ప్రజా పాలనను అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆచరణలో గత పాలకుల వలె వ్యవహరిస్తున్నదని దౌర్జన్యాన్ని నిర్బంధాలను అణిచివేతను కొనసాగిస్తూ పేదలపై ప్రతాపాన్ని చూపిస్తున్నదని ఈ



క్రమంలో నిరుపేదలైన గుడిసె వాసులను నిరాశ్రయులను చేయటానికి ప్రయత్నిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో విలువైన వివిధ రకాల ప్రభుత్వ భూములు అంగ అర్థబలం కలిగిన వ్యక్తులు తమ అధికార అండదండ్రులతో అన్యాక్రాంతం చేసి అమ్మకాలు కొనుగోలు చేసి కోట్లు గడిస్తుంటే పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం అమాయక గుడిసేవాసులపై కేసులు పెట్టి ఇబ్బందులు గురిచేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు ఇప్పటికైనా తక్షణమే గుడిసె వాసులపై పేదలపై నిర్బంధాన్ని ఆపి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని లేకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు ఈ ఆందోళనతో ట్రాఫిక్ స్తంభించడంతో పోలీసులు నాయకులను కార్యకర్తలను అరెస్టు చేసి బలవంతంగా తొలగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం ఎంసీపీఐ(యు) రాష్ట్ర జిల్లా నాయకులు తక్కల్లపల్లి శ్రీనివాసరావు షేక్ బాషుమియా ఎన్ రెడ్డి హంసారెడ్డి నున్న అప్పారావు రాచర్ల బాలరాజు గోనె కుమారస్వామి చింతమల రంగయ్య కన్నం వెంకన్న మంద రవి వంగల రాగసుధ నేదునూరి జ్యోతి నల్లిగంటి రత్నమాల కనకం సంధ్య మాలోత్ సాగర్ ఎలకంటి రాజేందర్ గడ్డం నాగార్జున మాస్ సావిత్రి సింగారపు బాబు ఏదునూరి వెంకట్రాజ్యం గన్నారపు రమేష్ లతోపాటు వేలాదిమంది ప్రజలు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి మండలంలో పర్యటించి ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న :-జారే

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

## అర్హులైన ఓటర్లు జాబితా నుండి తొలగిపోకుండా బిఎల్ఎ లు సమర్థవంతంగా గ్రామస్థాయిలో పనిచేయాలన్న:- ఎమ్మెల్యే

**అన్నపురెడ్డిపల్లి,జూన్ 27, నిలగిరి వార్త న్యూస్**

అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేసి వారి కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు,అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేసి, ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు, అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పేద కుటుంబాలకు అందిస్తున్న సన్న బియ్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అలాగే ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించి, ప్రతి అర్హులైన కుటుంబం ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు,స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐ ఆర్) ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉండేలా తప్పనిసరిగా తమ వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ఒక్క అర్హుడి ఓటు కూడా కోల్పోకుండా ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు,మన ఓటు... మన హక్కు... మనమే కాపాడుకుందాం" అనే సందేశంతో ప్రజాస్వామ్యంలో ఓటు విలువను వివరించిన ఎమ్మెల్యే,ఈ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు ( బి ఎల్ ఎ లు), కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పర్స వెంకట్, జిల్లా నాయకులు వేముల రమణ,( బిఎల్ఎ )మండల కోఆర్డినేటర్ లక్ష్మారెడ్డి, అబ్బుగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కన్వీనర్ తుమ్మూరు రామిరెడ్డి,చావా తిరుపతిరావు, కురం కృష్ణ, చిలుకూరి శ్రీనివాసరెడ్డి,కళ్లెం చెన్నారావు, మీదే సీతారాములు, కంచు శ్రీను, మిద్దె శివాజీ, లంక అర్జున్, పోతురాజు కృష్ణ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు......



# పర్యావరణ పరిరక్షణకు పాటుపడండి

## స్వదేశీ వస్తువులను ఆదరించండి సమరసతా వేదికను ప్రజల్లోకి తీసుకు వెళ్ళండి

## సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 27:**

మానవ విలువలకు అద్దంపట్టే సంస్కృతి సాంప్రదాయాలు ఆచారాలు దూరమైపోతున్నాయని వాటిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో వేదిక జిల్లా అధ్యక్షులు బోయినపల్లి కోటిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమరసతా వేదిక జిల్లా ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత హిందూ సాంప్రదాయంలో అతి ముఖ్యమైన కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రోజురోజుకు పర్యావరణం మరింత దెబ్బతింటుందని మానవ మనుగడలో పర్యావరణానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు పర్యావరణం దెబ్బతింటే మానవ సమాజం మనుగడకే ప్రమాదమని హెచ్చరించారు. భారతదేశంలో బ్రిటిష్ పాలన కాలంలో విదేశీయులు స్వదేశీ వస్తువులను మనకు దూరం చేస్తూ విదేశీ వస్తువులను మనకు అలవాటు చేసి పోయారని అదే అలవాటు వలన భారతదేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులను వాడుతూ విదేశీ వస్తువులకు దూరంగా ఉండాలని తద్వారా భారత ఆర్థిక వ్యవస్థకు తోడ్పడాలని ఆయన అన్నారు. ప్రపంచ దేశాలలో భారత దేశ కుటుంబ వ్యవస్థకు ఎంతో గౌరవం విలువలు ఉన్నాయని అలాంటి గౌరవం విలువలు నేడు అడుగంటిపోయి మానవత్వానికే ప్రశ్నార్థకమవుతుందన్నారు. కుటుంబ సభ్యులు వారానికి ఒక్కసారైనా కలుసుకొని కలిసి భోజనం చేయాలని ఆయన సూచించారు పెద్దలను గౌరవిస్తూ విలువలతో మానవత్వానికి పెద్దపీట వేయాలన్నారు. నేడు సమాజంలో పారిశుద్ధ్య కార్మికుల పట్ల ప్రజలకు చిన్న చూపు ఉందని అది ఎంత మాత్రం సమంజసం కాదని అన్నారు. వారి వలన సమాజం ఆరోగ్యంగా ఉంటుందనేది ప్రజలు గ్రహించాలని తద్వారా పారిశుద్ధ్య కార్మికులను గౌరవించాలన్నారు. ఈ సందర్భంగా సమరసతా వేదిక పర్యావరణం, స్వదేశీ వస్తువులు, పౌర విధులు, కుటుంబ వ్యవస్థ, సమరసతా వేదిక కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని అనే ఐదు అంశాలపై సమావేశం తీర్మానం చేసింది. ఈ సమావేశంలో సమరసతా వేదిక రాష్ట్ర కార్యదర్శి కేసర జైపాల్ రెడ్డి, ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం మహబూబాబాద్ మూడు జిల్లాల కన్వీనర్ యలమందుల మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండేటి గోపి, సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు పి స్వర్ణ కుమార్, వేదిక మహిళా అధ్యక్షురాలు మచ్చా శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# మొబైల్ టిబీ ఎక్స్ రే స్క్రీనింగ్ కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్





**జయశంకర్ భూపాలపల్లి.జూన్ 27**

**నీలగిరి వార్త**

ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించే దిశగా వైద్య సిబ్బంది కృషి చేయాల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల గ్రామ పంచాయతి కార్యాలయంలో శనివారం మొబైల్ టిబి ఎక్స్రే స్క్రీనింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్క్రీనింగ్ ప్రక్రియ, లక్ష్యాల సాధనను జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి, రికార్డురూము తో పాటు కార్యాలయాన్ని పరిశీలించారు. భవనం శిథిలావస్థకు చేరుకున్నందున, మరమ్మత్తులు నిర్వహణకు ప్రతిపాదనలు పంపించాలని తహసీల్దార్ ను ఆదేశించారు.తదుపరి బల్క్ ల్యాండ్ సర్వే ప్రక్రియపై తహసీల్దార్ ను అడిగి తెలుసుకుని, సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం రావులపల్లి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి, చిన్నారులకు అందిస్తున్న వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. మాతా–శిశు సంరక్షణ రికార్డులు, మొబైల్లో వాక్సిన్ నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. వ్యాధుల బారిన పడకుండా చిన్నారులను కాపాడేందుకు తప్పనిసరిగా వాక్సిన్ ఇప్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, తహసీల్దార్ శ్వేతా, ఎంపిడిఓ వెంకటేష్ తదిత

# రైతుల పక్షపాతికి భూ నిర్వాసితుల గోస కనిపిస్తలేదా

## - బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష


**పెద్దపల్లి ప్రతినిధి, నీలగిరి వార్త**

రైతుల పక్షపాతిగా చెప్పుకునే ఎమ్మెల్యే విజయ రమణ రావుకు భూ నిర్వాసితుల గోస కనిపిస్తలేదా అంటూ బీ ఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆమె మండలంని పెద్దకల్వల గ్రామం వద్ద ప్రతిపాదిత బైపాస్ రోడ్డు నిర్మాణం పనులను రైతులు అడ్డుకోవడం ఇప్పుడు తీవ్ర వివాదాస్పదంగా మారింది. అధికారులు రైతులను సంప్రదించకుండా,ఏకపక్షంగా వ్యవసాయ భూముల్లో మార్కింగ్లు వేయడాన్ని బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష తీవ్రంగా ఖండించారు. ఆందోళన చేస్తున్న భూ నిర్వాసిత రైతులకు ఆమె సంఘీభావం ప్రకటించారు. గతంలో గ్రామ ప్రజాప్రతినిధికి చెందిన స్థలానికి సమీపంగా బైపాస్ రోడ్డు ఉండాలని నిర్ణయించిన ప్పటికీ,తాజాగా ప్రణాళికను మార్చి, చిన్న, సన్నకారు రైతుల సారవంత మైన వ్యవసాయ భూముల మీదుగా రోడ్డును మళ్లించడం వెనుక పెద్ద కుట్ర ఉందని దాసరి ఉష ఆరోపించారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా, హడావుడిగా ఎర్రజెండాలు పాతడం వెనుక అధికార పార్టీ నేతల స్వార్థం దాగి ఉందని ఆమె మండిప డ్డారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ రైతుల పొట్ట కొట్టి,వారి భూములను లాక్కోవాలని చూడటం దుర్మార్గమని,ఒక రైతుకు మూడు ఎకరాల వరకు భూమి పోయే పరిస్థితి ఉంటే, ఆ కుటుంబాలు రోడ్డున పడతాయని, దాదాపు 15 ఎకరాల సారవంతమైన భూమి ఈ సర్వే వల్ల నాశనమవుతోంది. కొందరు బడా వ్యక్తుల అక్రమ కట్టడాలను కాపాడటం కోసమే పేద రైతుల భూములను బలి ఇస్తారా అంటూ ప్రశ్నించారు. భూ రికార్డులను సమగ్రంగా పరిశీలించకుండా,రైతుల అనుమతి లేకుండా చేసే సర్వేలను వెంటనే నిలిపివే యాలన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి, భూ నిర్వాసిత రైతులకు తగిన న్యాయం చేయాలని కోరారు. రైతుల సమస్యను పట్టించు కోకుండా,బలవంతంగా భూసేకరణకు ప్రయత్నిస్తే రైతుల సమస్య పరిష్కారమ య్యే వరకు వారి పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తామని, అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆమె స్పష్టం చేశారు.

# నల్లబెల్లి మండలంలో ప్రాణం తీసిన ఈత సరదా

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నల్లబెల్లి మండలంలో విషాదం నెలకొంది. స్థానికుల ప్రకారం.. కన్నరావుపేటకు చెందిన రోహిత్(11) నలుగురు స్నేహితులతో కలిసి చెరువు వద్దకు వెళ్లాడు. ఈతకు దిగిన సమయంలో చెరువు లోతును అంచనా వేయలేక ఒక్కసారిగా గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న స్థానికులు గాలింపు చేపట్టి బాలుడిని బయటకు తీయగా.. అప్పటికే ప్రాణాలు కోల్పోయాడు.ఘటనతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోగా, గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.



# భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ వరంగల్ పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా.

## సన్నాహక సమావేశంలో పాల్గొన్న డాక్టర్ లక్ష్మణ్ , గరికపాటి మోహన్ రావు ని సన్మానించిన.

**డాక్టర్ వన్నాల వెంకట రమణ**

ఈనెల 29వ తేదీన వరంగల్ పర్యటనకు విచ్చేస్తున్న బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ పర్యటనను పురస్కరించుకుని, వరంగల్లో మీడియా సమావేశం సన్నాహక సమావేశనికి ముఖ్య అతిధులుగా రాజ్యసభ సభ్యుడు కోవా లక్ష్మణ్ , మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు , వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవి , హన్మకొండ జిల్లా అధ్యక్షుడు సంతోష్ రెడ్డి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకట రమణలి హాజరయ్యారు.సమావేశానికి హాజరైన ముఖ్య అతిథులు శ్రీ కోవా లక్ష్మణ్ ని గరికపాటి మోహన్ రావు ని సన్మానించిన డాక్టర్ వన్నాల వెంకట రమణ.

ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు శ్రీ మార్తినేని ధర్మ రావు , వన్నాల శ్రీరాములు , కొండేటి శ్రీధర్ , గువ్వల బాలరాజు , కాంటెస్టేడ్ అభ్యర్థులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు , రావు పద్మ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జలగం రంజిత్ , జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్ , సీనియర్ రాష్ట్ర నాయకులు కుసుమ సతీష్ , శ్రీ సత్యనారాయణ బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.






# ధర్మసాగర్ ఇన్స్ స్పెక్టర్ ను అటాచ్డ్ చేస్తూ సిపి ఉత్తర్వులు జారీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ కమిషన్ పరిధిలోని ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రావు ను ఏ.ఆర్ అటాచ్డ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్స్పెక్టర్ శ్రీధర్ రావు పై పలు ఆరోపణలు రావడంతో వచ్చిన ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి జరిపి నివేదిక సమర్పించాల్సిందిగా అప్పటి వరకు ఇన్స్పెక్టర్ ను ఏ.ఆర్ అటాచ్డ్ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.



# రోళ్ల వాగు అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### రోళ్ల వాగును పరిశీలించిన సంక్షేమ శాఖ మంత్రి, జగిత్యాల ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి :నీలగిరి వార్త జూన్ 26 :**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని రోళ్ల వాగును సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రోళ్ల వాగు పరిసర ప్రాంతాలను సందర్శించిన మంత్రి, వాగు ప్రస్తుత పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో నీటి ప్రవాహం, వాగు సామర్థ్యం, ప్రజలకు ఎదురయ్యే సమస్యలపై సమగ్రంగా వివరాలు సేకరించారు. ఈ సంద ర్భంగా వాగు అభివృద్ధికి అవసరమైన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోళ్ల వాగు గట్టు బలహీనంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వర్షాల సమయంలో వరద నీరు గ్రామాల్లోకి ప్రవేశించకుండా అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా వాగులో ఉన్న మట్టి, చెత్త, పొదలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ రోళ్ల వాగు పరిసర ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. స్థానిక ప్రజల సమస్యలను



పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూవర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడినా వెంటనే స్పందించేలా కార్యాచరణ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రజల భద్రత, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ పరిశీలనలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు యువత లక్ష్యాలకు అవరోధం: మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ జూన్ 26నీలగిరి వార్త**

కరీంనగర్‌కు చెందిన ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మత్తు పదార్థాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన పోస్టర్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆవిష్కరించారు. తీగలగుట్టపల్లిలోని మేయర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, యువత ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మంచి స్నేహితులను ఎంచుకుని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా జీవిత లక్ష్యాలను చేరుకోవచ్చని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని సమాజాన్ని చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ రాపోలు గోపికృష్ణ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన శరీరం, ప్రశాంతమైన మనస్సు, ఉజ్వల భవిష్యత్తుకు మత్తు పదార్థాలు హానికరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సాదవేణి లావణ్య మునిందర్, నగునూరు సర్పంచ్ సాయిల్ల శ్రావణి మహేందర్, ఆసరా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.




# ప్రతి కుటుంబానికి మెరుగైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం

### బీర్‌పూర్‌లో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి, జగిత్యాల ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి**

**నీలగిరి వార్త జూన్ 26 :**

జగిత్యాల జిల్లాలోని బీర్పూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ప్రతి గ్రామీణ కుటుంబానికి మెరుగైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందుతున్న వైద్య సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ వైద్య సంస్థలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా అధికారులు సేవలందించాలని కోరారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందడం ద్వారా తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ముందుగానే నివారించవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను వారి గ్రామాలకే చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. బీర్పూర్‌లో నూతనంగా ప్రారంభమైన ఈ ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కేంద్రంలో అందుబాటులో ఉండే వైద్య సేవల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రాథమిక



ఆరోగ్య కేంద్రంలో అన్ని వైద్య సేవలు సమర్థవంతంగా అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన వైద్యులు, సిబ్బంది, మందులు, వైద్య పరికరాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఆసుపత్రికి వచ్చినప్పుడు వారికి సత్వర సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. రోగులకు మెరుగైన సేవలు అందించే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంఅండ్‌హెచ్‌వో) డా. సుజాత, వైద్యులు, వైద్య సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలయ భూమి పూజలో పాల్గొన్న శీను బాబు.

**కమాన్ పూంనీలగిరి వార్త పాలకుర్తి మండలం**

భామ్లు నాయక్ తండాలో నిర్మిస్తున్న సంత్ సేవలాల్ మహారాజ్, మేరమ్మ తల్లి ఆలయ భూమి పూజలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొన్నారు. మంథని నియోజకవర్గం పాలకుర్తి మండలంలోని భామ్లు నాయక్ తండా గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సంత్ సేవలాల్ మహారాజ్ మరియు మేరమ్మ తల్లి ఆలయ భూమి పూజ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొన్నారు. ఆయనకు బంజారా సాంప్రదాయ ప్రకారంగా కులస్తులు ఆహ్వానం పలికారు. సాంప్రదాయ దుస్తులను ఆయనకు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తై గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక శాంతి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఆలయాలు సమాజంలో ఐక్యతను, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. సుర సమ్మయ్య, సుర సునీత, జ్యోతి శంకర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



# ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలు.

**కమాన్ పూర్‌నీలగిరి వార్త .**

రామగిరి మండలం లో సాహు మహారాజ్ 152 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంథని నియోజకవర్గ రామగిరి మండల కల్వచర్ల లో మండల ఉపాధ్యక్షులు ఇరుగురాల సదానందం అధ్యక్షతన జరిగిన లో బహుజన్ సమాజ్ పార్టీ ఛత్రపతి సాహు మహరాజ్ 152 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాహుమహరాజ్ చిత్ర పటానికిపూల మాల వేసి గణంగా నివార్లు అర్పించడం జరిగింది. జిల్లా కార్యదర్శి నక్క తిరుపతి జిల్లా కోశాధికారి పులిపాక బొంద్యాలు హాజరు కావడం జరిగినది మంథని నియోజకవర్గ ఇంచార్జి జనగామ రవికుమార్ మాట్లాడుతూ.. భారతదేశంలో సామాజికన్యాయం కులప్రాతినిద్యానికి బీజం వేసిన మహనియుడు ఛత్రపతి సాహు మహరాజ్ 1874జూన్ 26న మహారాష్ట్రలో జన్మించిన ఆయన 1894-1922మధ్య కాలంలో అనేక సంస్మరణలు చేపట్టి వెనుకబడిన వర్గాల దళితుల అభ్యున్నతి కోసం కృషిచేస్తు కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు తొలిసారిగా విద్యా ఉద్యోగాల్లో 50%రిజర్వేషన్ కల్పిస్తూ చారిత్రక ఉత్తర్వులు జారీ చేసిన గొప్ప మహనీయుడు ఆయన కులంతో సంబంధం లేకుండా అందరికీ విద్యా అందాలనే లక్ష్యంతోపనిసేసిన ఆయన మార్గదర్శకంగా నిలిచారు అంటరాని తనానికి చట్టాలు తీసుకువచ్చి సామాజిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతిభను గుర్తించి ఉన్నత విద్యకోసం ఆర్థిక సాయం అందించారు అంబేద్కర్ ను అణగారిన వర్గాల భవిషత్ వారసుడిగా ప్రకటించారు సాహూజి మహారాజ్ దూరదృష్టి ఫలితంగానే ఆయన ప్రపంచ మేధావిగా ఎదిగారు భారత రాజ్యాంగ నిర్మాత గా ఎదిగారు అన్నారు ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఏట సంపత్ బీఎస్పీ నాయకులు మగ్గి బానేష్ బూడిద రాకేష్ రాము వేగోలపు కుమార్ కలిపాక చంద్రయ్య లక్ష్మణ్ పాల్గొన్నారు.



# కంప్యూటర్ ఆఫరేటర్లను కొనసాగించాలి

### మంత్రి అడ్లూరికి వినతి పత్రం అందజేసిన ఆఫరేటర్లు.

**జగిత్యాల జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త :**

రెవెన్యూ శాఖలో గత 20 సంవత్సరాల నుండి పని చేస్తున్న 632 టైపిస్ట్, కంప్యూటర్ ఆఫరేటర్లను యాధావిధిగా విధుల్లో కొనసాగించాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి శుక్రవారం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. టైపిస్ట్, కంప్యూటర్ ఆఫరేటర్లను డిస్కొంటినేషన్ చేయమని ప్రభుత్వం మెమో జారీ చేసిందని వారు మంత్రికి వివరించారు. మెమో రద్దు చేసి ఆఫరేటర్లను యాధావిధిగా విధుల్లో కొనసాగించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీరేవంత్ రెడ్డి కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడి టైపిస్ట్, కంప్యూటర్ ఆఫరేటర్ సేవలను వినియోగించుకునే విధంగా సహకరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందించిన వారిలో స్టేట్ యూనియన్ జనరల్ సెక్రటరీ యం. భూమేష్, జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, దేవాల గోపి, రాపర్తి రాజేందర్, నరేష్, మహేందర్ , అర్జున్, వినోద్, సల్మాన్, రాజేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# యువత డ్రగ్స్ జోలికి పోవద్దు

### - వెంకటాపురం సీఐ ముత్యం రమేష్

**నీలగిరి వార్త**

యువత డ్రగ్స్, మత్తు పదార్థాల జోలికి వెళ్ళొద్దని వెంకటాపురం సిఐ ముత్యం రమేష్ అన్నారు. శుక్రవారం వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలని, డ్రగ్స్ కి బానిస అవడం వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించి డ్రగ్స్ అమ్మినా,కొన్న,సేవించినా మరియు రవాణా చేసిన నేరంగానే పరిగణించ బడుతుందని వివరించారు. డ్రగ్స్ అందులో ముఖ్యంగా గంజాయి సంబంధించిన సమాచారం ఇస్తే రూపాయలు 5000/- నగదు బహుమతి ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు తిరుపతి రావు, తిరుపతి రెడ్డి, అలుబాక సర్పంచ్ ఆదిలక్ష్మి , బోదపురం సర్పంచ్ కోర్స నరసింహరావు మరియు యువత పాల్గొన్నారు.




# విద్యార్థులను అభినందించిన మంత్రి అడ్లూరి.

**జగిత్యాల జిల్లా ప్రతినిధి :నీలగిరి వార్త జూన్ 26 :**

అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చిన పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండల విద్యార్థులను రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభినందించారు. మే 29నుండి 31వరకు నేపాల్ దేశం కాట్మాండ్ లో జరిగిన ఇంటర్నేషనల్ కరాటగామానికి చెందిన రూషగాని వినూత్న అండర్ 9-10 బాలికల స్పారింగ్ విభాగంలో ప్రథమ స్థానం నిలువగా అండర్ 14-15 బాలికల స్పారింగ్ విభాగంలో వి నిహారిక ప్రథమ స్థానంలో నిలవగా దాసరి ధనస్విని 9-10 విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. ఓదెల గ్రామానికి చెందిన లాగిశెట్టి శరణ్య 16-17 బాలికల స్పారింగ్ విభాగంలో తృతీయ స్థానంలో నిలిచి బ్రౌంజ్ మెడల్ సాధించగా అండర్ 17-18 బాలికల స్పారింగ్ విభాగంలో ఎంబడి చందన తృతీయ స్థానం స్థానం బ్రౌంజ్ సాధించారు. కరాటే మాస్టర్ కాలువల రమేష్ ఆధ్వర్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలువగా వీరిని మంత్రి లక్ష్మణ్ కుమార్ అభినందించారు.



# కొడిమ్యాల లో ఘనంగా మొహర్రం వేడుకలు

**కొడిమ్యాల, నీలగిరి వార్త జూన్ 26**

కొడిమ్యాల మండల కేంద్రంలో మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్దపులి వేషాలతో ఆటలాడుతూ పీరీ ల పండుగను జరుపుకున్నారు. పీర్లను ఊరిగింపుగా తీసుకుని వెళ్లి నిమజ్జనం చేశారు.

# రాజన్న ఆలయ విస్తరణ పనులు వేగం

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### రాజన్న ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.
వేములవాడ లో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులను శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,దేవాదాయ శాఖ ,పర్యావరణ, అటవీ శాస్త్ర మరియు సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ , జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పరిశీలించారు. పనుల పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు..బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనుల వద్ద ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని వివరించారు. ఇప్పటి వరకు 35 శాతం పూర్తి అయ్యాయని తెలిపారు.శృంగేరి పీఠాధిపతి సూచనలు, ఆగమ శాస్త్రం ప్రకారం భక్తుల మనోభావాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు.ఆలయ విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.. ఆలయ విస్తరణ అభివృద్ధిలో భాగంగా ఒక్కో పనికి ఒక్కో గడువు పెట్టుకొని ముందుకు పోతున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి, మంత్రుల సహకారంతో,శృంగేరి పీఠం వారి సూచనలకు అనుగుణంగా ముందుకు పోతున్నామన్నారు...ప్రస్తుతం అనిమిటి మండపంలో భాగంగా అద్దాల మండపం బ్రహ్మణ సత్రం, నిత్య అన్నదాన సత్రం,ఇతర పనులు వేగంగా జరుగుతున్నాయని, మరో 1000 సంవత్సరాల పాటు ఉండేలా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నమని, త్వరలోనే పనులు పూర్తి చేసి భక్తులకు మెరుగైన దర్శనం కల్పిస్తామన్నారు.. వేములవాడ పట్టణంతో పాటు రాజన్న ఆలయాన్ని సమపాళ్లలో అభివృద్ధి చేస్తామని తెలిపారు..47 కోట్లతో రోడ్డు విస్తరణ, ఆరు కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు..రాజన్న ఆలయ అభివృద్ధితో పాటు 20 కోట్లతో బద్ధిపోచమ్మ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.. నాంపల్లి గుట్ట ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని అందులో భాగంగా ఇప్పటికేనాంపల్లి ఎయిర్ ఫోర్స్ విమానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు..రానున్న రోజుల్లో నాంపల్లి గుట్టను పర్యాటక రంగంలో తీర్చి దిద్దుతామని తెలిపారు ఆధ్యాత్మిక వాతావరణంలో సకల సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని ,భక్తుల మనోభావాలు, ఆగమ శాస్త్ర అనుగుణంగా రాజన్న ఆలయ నిర్మాణం చేపడుతున్నామన్నారు..అంతర ఆలయం అలాగే ఉంటుందని,రాజన్న ఆలయాన్ని అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి అభివృద్ధి చేస్తున్నామని, శిలలతో నిర్మాణం ఉంటుందని తెలిపారు..సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ.. రాజన్న ఆలయ ఆలయ పనులు పరిశీలించడం జరిగిందన్నారు..వచ్చే ఏడాది ఆలయ విస్తరణ పనులు పూర్తి చేసి భక్తులకు స్వామి వారి దర్శనం కలిగేలా ఏర్పాటు చేస్తున్నాం అన్నారు..రాష్ట్ర ప్రభుత్వం, విప్ సూచనలతో అబివృద్ధి చేస్తున్నామన్నారు. మరిన్ని అభివృద్ధి పనులకు అంచనాలు రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం భక్తులకు భీమేశ్వర ఆలయంలో ఆర్జిత సేవలు దర్శనాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కేవస్పీ కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ పట్టణ సిఐ వీరప్రసాద్ ట్రాఫిక్ ఎస్సై రాజు తదితరులు పాల్గొన్నారు.








# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో జిల్లా పనితీరు అభినందనీయం






### ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక అమలులో కామారెడ్డి జిల్లా ఆదర్శంగా నిలవాలి: ప్రత్యేక అధికారి బి. విజయేంద్ర, ఐఏఎస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక అమలుపై నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి విచ్చేసిన లిప్రత్యేక అధికారి శ్రీమతి బి. విజయేంద్ర, ఐఏఎస్., కార్యదర్శి, ఎస్‌సీడీ, కార్యదర్శి, టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ కమిషనర్, ఎస్‌సీడీ (ఎఫ్ఏసీ)కు శనివారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పూలమొక్కను అందించి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం జిల్లాలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వివిధ శాఖలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై 10 శాఖలకు సంబంధించిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రత్యేక అధికారికి జిల్లా అధికారులు వివరించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి బి. విజయేంద్ర మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాను అభివృద్ధిలో రాష్ట్రంలో ముందంజలో నిలిపి మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు ప్రతి లబ్ధిదారుని వద్దకు చేరేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. జిల్లాలో జరుగుతున్న మంచి కార్యక్రమాలు, విజయగాథలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని కోరారు.
99 రోజుల కార్యాచరణలో చేపట్టిన పనులను శాఖల వారీగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో అమలు చేసి, నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని సూచించారు. ఇప్పటివరకు సమర్థవంతంగా పనిచేస్తున్న జిల్లా అధికారులను అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసు శాఖ చేపట్టిన చర్యలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు, అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించగలిగారని తెలిపారు.విద్యా రంగంలో అధికారులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని అభినందించి బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచాలని, విద్యాశాఖ చేపడుతున్న బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రతి అర్హ విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా విస్తృత అవగాహన కల్పించి, తల్లిదండ్రులను ప్రోత్సహించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను మెరుగుపరచి, వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసి నాణ్యమైన విద్య, వసతి, భోజనం, ఇతర సౌకర్యాలను కల్పిస్తోందని తెలిపారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సంక్షేమ హాస్టళ్లలో పరిసరాల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు దోమతెరలను వినియోగించడంతో పాటు అవసరమైన పారిశుధ్య చర్యలు చేపట్టాలని అన్నారు. హాస్టళ్లలో ఏవైనా మరమ్మత్తుల అవసరం ఉంటే వెంటనే పూర్తి చేయించాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా పాఠశాలలు, కళాశాలల స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అలాగే, ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ) ప్రమాణాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు విక్టర్, ఎస్.వి. గిరి, డీఎఫ్ఓ నిరాజ్, డి ఆర్ వో పాండు,ఆర్డీఓలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కోనవేని సాంబశివరావు ఎమ్మెల్యేను అరెస్టు ను ఖండించిన

### వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ సిపిఐ కడారి రాములు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**


రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో కార్మిక సంఘం గుమ్మి పుల్లయ్య భవన్ లో సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కోనవేని సాంబశివరావు ఎమ్మెల్యే ను వరంగల్ లో పేదలేసుకున్నటు వంటి గుడిసెలను సందర్శిస్తున్న క్రమంలో అరెస్టు చేయడం వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ సిపిఐ కడారి రాములు ఖండిస్తూ దేశంలో పేదలకు ఇండ్లు లేనటువంటి నిరుపేదలకు ప్రభుత్వాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సర్వే చేసి వారికి నిర్మానించి ఇల్లు ఇవ్వవలసిన బాధ్యత ఉన్నప్పటికీ నిరుపేద కుటుంబాలను పక్కనపెట్టి కాలయాపన చేస్తున్న క్రమంలో పేదలకు వేసుకున్నటువంటి గుడిసెలు పట్టాలి ఇచ్చి అందించాలని కోరినప్పటికీ అక్రమ అరెస్టులు చేయడం సరికాదని వెంటనే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పేదలకు ఇండ్లు లేనటువంటి వారికి సర్వే జరిపి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు జాగలున్నటువంటి వారికి పూర్తిస్థాయిలో ఐదు లక్షల రూపాయలు అందించాలని కోరడం జరిగింది లేని వీడలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని కడారి రాములు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల ఆంజనేయులు కొలతలు అంజయ్య తదితరు సిపిఐ నాయకులు పాల్గొన్నారు




## రుద్రంగిలో (ఎస్ఐఆర్)పై బీఎల్ఏలకు అవగాహన సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై బీఎల్ఏలకు అవగాహన సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగాఆ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు ఇచట కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవాలని, పేరు లేకపోతే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కును కాపాడుకోవడంలో బీఎల్ఏలు, రుద్రంగి కాంగ్రెస్ నాయకులు ప్రజలకు సహకరించాలని పిలుపునిచ్చారు..




## దోమకొండ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

దోమకొండ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ప్రత్యేక అధికారి విజయేంద్ర, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.
ఈ సందర్భంగా విద్యార్థినులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ పాఠశాలలో విద్య, వసతి, ఆహారం, ఇతర సౌకర్యాలపై ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.
వారి సమస్యలు, విద్యాభ్యాసం, వసతి, ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు.విద్యార్థినులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు (హెల్త్ చెకప్‌లు) నిర్వహిస్తున్నారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువగా ఉండే నేపథ్యంలో ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా దోమతెరలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే, విద్యార్థులందరికీ యూనిఫాంలు అందజేశారా అని ఆరా తీశారు. యూనిఫాం వస్త్రం అందిన వెంటనే ఎలాంటి ఆలస్యం లేకుండా కొలతలు తీసి కుట్టించి విద్యార్థులకు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నాయా అనే విషయాన్ని తెలుసుకుంటూ, అలాంటి ఘటనలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.విద్యార్థులు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని సూచించారు.భోజనం చేస్తున్న విద్యార్థినులకు పోషకాహారం ప్రాముఖ్యతను వివరిస్తూ, అన్నం తక్కువగా, కూరలు, ఆకుకూరలు, పప్పు, గుడ్లు వంటి పోషకాహారం ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. వడ్డించిన కూరలను పూర్తిగా తినాలని, ఆహారాన్ని వృథా చేయకూడదని చెప్పారు.విద్యార్థులు భోజనం చేసే సమయంలో ఉపాధ్యాయులు, వార్డెన్లు ప్రత్యేకంగా పర్యవేక్షించి ప్రతి విద్యార్థి సరైన మోతాదులో పోషకాహారం తీసుకునేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వసతి, మెరుగైన విద్యా వాతావరణం, అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.



# కామారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఇద్దరికి తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మాచారెడ్డి-ముస్తాబాద్ రోడ్డులో కాకలు గుట్ట తండా సమీపంలో ఈ ప్రమాదం సంభవించింది. స్థానికుల కథనం ప్రకారం, అతివేగంగా వస్తున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న దుంపల వికాస్ (22), బంగ్లా అన్వేష్ గౌడ్ (23) తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాద సమాచారం అందిన వెంటనే స్థానికులు స్పందించి, గాయపడిన యువకులను కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, వీరిలో ఒకరి ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో, వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఆసుపత్రికి రిఫర్ చేశారు. మరో యువకుడికి కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. గాయపడిన యువకులు గంభీరావుపేట్ గ్రామానికి చెందినవారు. దుంపల వికాస్ విద్యార్థి కాగా, బంగ్లా అన్వేష్ గౌడ్ ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు తెలిసింది. ప్రమాద సమయంలో వారి వద్ద ఉన్న నగదు, బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకుని, కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. అతివేగం, డ్రైవర్ నిర్లక్ష్యం వంటివి ప్రమాదానికి కారణమై ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.





# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## యోగా శిక్షకులు మిద్దె అజయ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు ఆదేశాలతో అధ్యాపకులు విద్యార్థులకు యోగ శిక్షణ, ధ్యానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్బంగా కళాశాల పూర్వ విద్యార్థి, యోగా శిక్ష కుడు అజయ్ కుమార్ రెండు గంటల పాటు యోగా ఆసనాలు వేసి విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. అలాగే యోగా వలన కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి ప్రతి రోజు యోగా కోసం సమయం కేటాయించాలి అని సూచించారు. యోగా వలన ఆరోగ్యం తో పాటు మానసిక ధైర్యం పెరుగుతుందన్నారు. ఈ సందర్బంగా అధ్యాపకులు. వీరేశం, సతీష్ లు మాట్లాడుతు యోగా ప్రాధాన్యత గురించి తెలియచేశారు. ఇక్కడ చదివే విద్యార్థులకు విద్య తో పాటు అన్ని రంగాలలో తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు సిద్ధంగా ఉన్నారని విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మల్లేశం, శ్రీకాంత్, అలంపల్లి శ్రీనివాస్, సరస్వతి, మనీషా, హారిక సిబ్బంది నరసయ్య, సోటేరియా పాల్గొన్నారు.





# శని త్రయోదశి సందర్భంగా శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ ఆలయానికి విచ్చేసి శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభంతో స్వస్తివాచనంతో ఘన స్వాగతం పలికారు.శని త్రయోదశి సందర్భంగా ఆలయంలోని నవగ్రహ మండపంలో శనీశ్వర స్వామివారికి నువ్వుల నూనెతో తైలాభిషేకం నిర్వహించారు. అనంతరం నల్ల వస్త్రం సమర్పించి, నవధాన్యాలతో ప్రత్యేక పూజలు చేసి శని దోష నివారణ కోసం ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ గారికి స్వామివారి తీర్థప్రసాదం, శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందించి వేదాశీర్వచనాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) రమాదేవి సహాయ కార్యనిర్వహణాధికారులు (ఏఈఓలు) జి. శ్రావణ్ కుమార్, జి.అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, నూగూరి నరేందర్, ఆలయ ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.





# నేడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాసోజు బొట్టు శ్రీను మాతృమూర్తి ద్వాదశదినకర్మ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసోజు బొట్టు శ్రీనివాస్ చారి మాతృమూర్తి దాసోజు ఆవుసుల రామమ్మ యొక్క ద్వాదశదినకర్మ వారి సొంత గ్రామం మెదక్ జిల్లా పాతూరులో జూన్ 28.06.2026 ఆదివారం రోజున రామమ్మ ద్వాదశదినకర్మ ఉందని కుమారుడు దాసోజు బొట్టు శ్రీనివాస్ చారి తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్, జిల్లా అధ్యక్షులు, టిపిసిసి జనరల్ సెక్రెటరీలు,కౌన్సిలర్స్ మాజీ కౌన్సిలర్స్ పార్టీ సీనియర్ నాయకులు , డైరెక్టర్స్ రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు నా యొక్క మిత్రులు, మా యొక్క కుటుంబ సభ్యులు, జర్నలిస్టు మిత్రులు అందరూ తప్పకుండా రాగలరని పేర్కొన్నారు.

# రిసార్ట్ లను మూసివేయాలి?

**నీలగిరి వార్త కరీంనగర్**

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘశీ జిల్లా అధ్యక్షులు క్యాదాసి ప్రభాకర్ మాట్లాడుతూ.. కరీంనగర్ పట్టణంలో కామనపూర్ గ్రామంలో రిసార్ట్ వ్యవహారం యువతి యువకులకు అద్దెలకు ఇచ్చుకుంటూ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా ఉంటున్న రిసార్ట్ లు,నిబంధనలను తుంగలో తొక్కుతూ రాత్రి పూట సాగుతున్న 'చీకటి వినోదాలు' మితి మీరుతున్నాయి. మందు, విందు లతో మత్తులో చిందులు.. కంచె దాటినతె కామం, హద్దులు మీరిన జూదం.. యువతులకు ఏరేస్తున్న ఫాంహౌ స్లలు చీకటి కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్ గా మారుతున్నాయి. హైదరాబాద్ కే పరిమితమైన ఫాంహౌస్ సంస్కృతి క్రమేణా జిల్లా కేంద్రాలకు సోకింది. ఫలితంగా చట్టవిరుద్ధమైన పనులకు సుర క్షితమైన అడ్డాలుగా మారుతుండటం ఆందోళన కలిగిస్తోంది. అధికారుల నిఘా లోపం వల్లే ఈ అక్రమ ఫాంహౌస్ వ్యాపారం మూడు పువ్వులు... ఆరు కాయలుగావిరాజిల్లుతున్నాయన్న విమర్శలు బలంగా విన్పిస్తున్నాయి.శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, యువతను పెడదోవ పట్టి స్తున్న అక్రమ ఫాంహౌస్లపై తక్షణమే ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్త చేశారు. ప్రశాంతత, వినోదాలకు వేదికలుగా నిలవాల్సిన ఫాంహౌస్లు చట్టవ్యతిరేక కార్యకాలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి.



# బద్దిపోచమ్మ ఆలయంలో అక్రమ వసూళ్లపై 10 రోజుల్లో చర్యలు తీసుకోకపోతే నిరసన దీక్ష చేపడతాం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండు వినోద్ వేములవాడలోని బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల నుంచి జరుగుతున్న అక్రమ వసూళ్లపై దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన అనంతరం తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండు వినోద్ మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని అనేక ఫిర్యాదులు అందాయని, వాటికి సంబంధించిన ఆధారాలు కూడా వెలుగులోకి వచ్చినప్పటికీ ఇప్పటివరకు సంబంధిత అధికారులు సమర్థవంతమైన చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. భక్తుల విశ్వాసాన్ని ఆసరాగా చేసుకుని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై వెంటనే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ రోజు సమర్పించిన ఫిర్యాదును దేవాదాయ శాఖ అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి 10 రోజుల్లోగా విచారణ పూర్తి చేసి తీసుకున్న చర్యలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. ఆలయ ప్రాంగణంలో భక్తులపై ఎలాంటి అక్రమ వసూళ్లు జరగకుండా పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు, భక్తులు చేసిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయడం తగదని, ఈ రోజు సమర్పించిన ఫిర్యాదుపై 10 రోజుల్లో ఎలాంటి చర్యలు తీసుకోకపోతే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో బద్దిపోచమ్మ ఆలయం ఎదుట శాంతియుత నిరసన దీక్ష చేపడతామని దండు వినోద్ హెచ్చరించారు. భక్తుల హక్కుల పరిరక్షణ కోసం తమ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు అరుకాల రమేష్, ప్రధాన కార్యదర్శి చెట్టిపల్లి నరేందర్ పాల్గొన్నారు.



# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

## బీఆర్ఎస్వి నియోజకవర్గ నాయకుడు పోతు అనిల్ కుమార్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, అలాంటి విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వి నియోజకవర్గ నాయకుడు పోతు అనిల్ కుమార్ డిమాండ్ చేశారు.శనివారం ఆయన మాట్లాడుతూ రూ.25 వేల నుంచి రూ.1 లక్ష వరకు ఫీజులు వసూలు చేయడమే కాకుండా, పాఠశాలల్లోనే పుస్తకాలను విక్రయిస్తూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. షిఫ్టింగ్‌కు సంబంధించి అనుమతులు లేకుండానే కొన్ని పాఠశాలలు కొత్త భవనాల్లో తరగతులు నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఈ అంశంపై ఫిర్యాదు చేసేందుకు రెండుసార్లు మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) కార్యాలయానికి వెళ్లినా అధికారి అందుబాటులో లేకపోవడం బాధాకరమన్నారు. వెంటనే ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకుడు లింగం రాకేష్ పాల్గొన్నారు.



# చొప్పదండి గురుకుల పాఠశాలలో ఇంటర్ సైన్స్ వింగ్ అడ్మిషన్ లు

## బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

**నీలగిరి వార్త కరీంనగర్**

చొప్పదండి పట్టణ సమీపం లోని కొలిమికుంట గురుకుల పాఠశాలలో హాస్టల్ వసతి లేదనే కారణం తో నిలుపుదల చేసిన ఎంపీసీ బైపీసీ సెక్షన్లలో అడ్మిషన్లు వెంటనే ప్రారంభించాలని ఎంపీటీసీ ఫోరం మాజీ మండల అద్యక్షులు, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.క్రితం సంవత్సరం కూడా హాస్టల్ వసతి లేదని అడ్మిషన్లు తీసుకోలేదని సంవత్సరం గడిచినప్పటికి వసతి ఏర్పాటు చేయడం పై కానీ నూతన అడ్మిషన్ల పై కానీ దృష్టి సారించిన నాధుడు లేదని ఆయన వాపోయారు. పాలకుల నిరక్షం వలన 160 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం కోల్పోయారని కరీంనగర్ జిల్లా కలెక్టర్ సత్వరం స్పందించిగురుకుల పాఠశాల లో ఇంటర్ సైన్స్ విభాగం అడ్మిషన్లు ప్రారంభించ చేయాలని సింగిరెడ్డి కృష్ణారెడ్డి, బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్, దొంతిసారపు సంపత్ లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు



# విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ

## అమ్మ జ్ఞాపకార్థం నోట్ బుక్ లను పంపిణీ చేసిన కంకణాల ప్రకాష్ చారి దంపతులు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ధరూర్ మండల పరిధిలోని కుక్కింద గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు అమ్మ జ్ఞాపకార్థం నోట్ బుక్కులను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని కంకణాల ప్రకాష్ చారి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని కుక్కింద గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లోని విద్యార్థులకు నోటుబుక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంకణాల ప్రకాశ్ చారి, కంకణాల మహేశ్వరి మాట్లాడుతూ, అమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు నోటుబుక్కులను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు బాగా చదివి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# ఓటు ను కాపాడుకోని బీజేపీ కి బుద్ధి చెప్పుదాం

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్**

ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో ప్రజల ఓట్లను తొలగించి వారికి అనుకూలమైన వాళ్ళను కాపాడడానికి తీసుకువచ్చిందే సర్ అని కావున ప్రజలందరూ తమ ఓట్లను కోల్పోకుండా సర్ కార్యక్రమంలో పాల్గొని కాపాడుకొని రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కూని ఉన్నటువంటి బిజెపిని రానున్న ఎన్నికల్లో ఓడ కొట్టడానికి సిద్ధం కావాలని సర్ లో అందరూ పాల్గొనాలని నినాదంతో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గోడ పత్రికను నేడు షాపూర్ నగర్ లో ఆవిష్కరించడం జరిగింది. అక్రమ చొరబాటు దారు లు ఇతర దేశస్తులు మరణించిన వారి ఓట్లను తొలగిస్తున్నామని ప్రచారంతో తీసుకువచ్చిన సర్ అసలు ఉద్దేశం బిజెపికి వ్యతిరేకులు అయినటువంటి ముస్లిం, క్రైస్తవ, దళిత, బహుజనుల ఓట్లు తొలగించడమే ప్రధాన ఉద్దేశం అని అన్నారు. రాజ్యాంగంలో ఓటు పౌరుని హక్కు అని చెప్తే, ఓటరుగా చేర్చుకోవాల్సింది పోయి గతంలో ఓటర్ అయిన వారినీ కూడా అనుమానాస్పదం గా ఉంచడం, పేర్లలో చిన్న చిన్న తప్పులు ఉన్నప్పటికీ పక్కన పెట్టడం లాంటివి అనేకం జరుగుతున్నాయని దీనివల్ల నష్టపోయేది ఎక్కువగా పనిచేసి బతికే కార్మికులేనని అన్నారు. సర్ పేరుతో బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికి వచ్చి ఫారం లు ఎప్పుడు ఇస్తారో తెలియక వారు పనులు మానుకోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డదని,దీనివల్ల ప్రజలకు ఆర్థిక భారమే కానీ ఎలాంటి ఉపయోగం లేదని, ఒకవేళ వారు ఫారంలో నింప లేక పోతే వారి ఓటు హక్కును తొలగించడం రానున్న రోజుల్లో ఓటు లేదనే కారణంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అందని పరిస్థితి ఏర్పడుతుందని ఇదే బిజెపి యొక్క అసలు ఎజెండా అని అన్నారు. ధనవంతులు ఫారంలు సరిగ్గా నింపి ఓటు పొందితే కార్మికులు సరిగ్గా నింపలేరు కాబట్టి కార్మికులకు ఓట్లు తొలగించి ధనవంతులకు ఓట్లుంచి మళ్లీ పూర్వం రోజుల్లో ఉన్నవాడికే ఓటు,లేని వాడికి లేనట్టు తీసుకురావడమే బిజెపి,ఆర్ఎస్ఎస్ యొక్క ప్రధాన లక్ష్యమని, ఇది తెలుసుకొని ప్రజలంతా ఓటును కాపాడుకోని రానున్న ఎన్నికల్లో అదే ఓటుతో బిజెపికి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శి కే స్వామి, ఏఐటిసి కార్యదర్శి బి శ్రీనివాస్ అధ్యక్షుడు హరినాథ్ రావు ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, యువజన సంఘం నాయకులు వంశీ, కీర్తి, పార్టీ నాయకులు సుంకిరెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఆకస్మికంగా తనిఖీలు చేపట్టిన ఎమ్మెల్యే..

**నీలగిరి వార్త:మంచిర్యాల :**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ ముల్కల్ల పాఠశాల లో ఆకస్మికంగా తనిఖీ చేసిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు. తరగతుల గదులను పరిశీలించి ఉపాధ్యాయులతో విద్యార్థులతో మాట్లాడగా మంచినీరు సమస్య ఉందని చెప్పగానే ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు వెంటనే స్పందించి సంబంధిత అధికారికి ఫోన్ చేసి మాట్లాడి వెంటనే పాఠశాలలో ఉన్న మంచినీరు సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు ప్రతి తరగతి గదుల్లో కూర్చులు బెంచీలు ఇతర అవసరాలు ఏమున్నా కూడ అతి తొందరగా తీరుస్తా అని ఉపాధ్యాయులకు విద్యార్థులకు హామీ ఇచ్చారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమాన్ని పరిశీలించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 293 డివిజన్ సూరారంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం (రా×=) ను లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లో తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటరు నమోదు ప్రక్రియను బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి సమర్థవంతంగా నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఓటరు జాబితాలో ఖచ్చితత్వం ఉండేలా అవసరమైన వివరాలను సేకరించాలని తెలిపారు. ప్రజలు బీఎల్ఓల ద్వారా అందించే ఎన్యుమరేషన్ ఫారమ్ ను సక్రమంగా నింపి సమర్పించాలని, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. అలాగే ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంతోష్, సురేందర్ రెడ్డి, రాంచందర్ రెడ్డి, శివ కుమార్, కృష్ణారెడ్డి, మౌనిక, మినాక్షి, అబ్బు, సజ్జు ఖాన్, లక్ష్మణ్, ప్రభకర్ రెడ్డి, నదీమ్ బూత్ లెవెల్ ఆఫీసర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటరు సవరణ ప్రక్రియ కీలకం

**- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తాండూరు, జూన్ 27 :**

ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటరు సవరణ ప్రక్రియ కీలకం అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారుల ద్వారా ఎన్యూమరేషన్ ఫారాలు ఓటర్లకు అందజేసే కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా యాలాల్ మండలం ముద్దాయిపేట్ గ్రామంలోని బూత్ నంబర్ 188లో, పగిడ్యాల్ గ్రామంలోని బూత్ నంబర్ 189, 190లలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్వయంగా ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ
ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకుని తప్పులు లేకుండా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు అత్యంత కీలకమని, అందువల్ల ప్రతి పౌరుడు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి వ్యక్తికి ఓటు హక్కు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్ , సర్ నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రావు, బి ఎల్ ఓ లు చాకలి మల్లయ్య, యాదగిరి, ఈశ్వరమ్మ, బి ఎల్ ఎ లు, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మహిపాల్, అమృతప్ప, స్థానిక సర్పంచులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన మేడ్చల్ డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి**

గాజులరామారం సర్కిల్ పరిధిలోని రోడ మేస్త్రి డివిజన్ లో డ్వాక్రా గ్రూప్ మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి స్వయం సహాయక సంఘాల మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని దాంట్లో భాగంగానే ఈ రోజు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు పరుస్తుందని మహిళలకు ఉచిత బస్సు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు మంజూరు మరియు ఇతర అనేక కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంది అని స్థానిక డ్వాక్రా సంఘాల మహిళలను ఉద్దేశించి మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో డ్వాక్రా గ్రూప్ సంఘాల మహిళలు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జాకీర్ బలరాం, సిహెచ్ బుచ్చిరెడ్డి, పద్మ, సలీం, రజాక్, దుర్గేష్, కల్పన, నరసింహా, ఆబేద్, లక్ష్మి, సుజాత, లావణ్య,తదితరులు పాల్గొన్నారు...



# కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా ఐ డి ఓ సి లో హెలెన్ కెల్లర్ జయంతి వేడుకలు నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సెర్ప్-దివ్యాంగుల సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా హెలెన్ కెల్లర్ జయంతి సందర్భంగా దివ్యాంగుల హక్కులు, సంక్షేమం మరియు వారి సాధికారతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి, హెలెన్ కెల్లర్ సేవలను స్మరించుకున్నారు. వారిసేవలను కొనియాడుతూ పూలమాలలు వేసి ఘనంగా వినమ్రంగా నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్మాట్లాడుతూ హెలెన్ కెల్లర్ జీవితం ఎన్ని సవాల్ లతో కూడుకున్నది అని తాను చూడలేని, మాట్లాడలేని పరిస్థితిలో కూడా తన వైకల్యాన్ని అధిగమించి తోటి దివ్యంగుల కోసం పాటు పడిందని ఆమె సేవలను కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి దివ్యంగులకు తినిపించడం అయినది. కార్యక్రమంలో డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఆర్డిఓ, డిఎస్డివో, అదనపు డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, జెడ్ఎస్ ఓ బి లు, ఎన్జీవో ప్రతినిధులు, దివ్యాంగుల ప్రతి నిధులు, హాజరు కావడం అయినది.




# ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

## ఆర్సెటి డైరెక్టర్ అమర్ సింగ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ అనే అంశంపై జరిగిన ఆరు రోజుల కార్యక్రమం శనివారంతో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆర్సెటి డైరెక్టర్ అమర్ సింగ్ మాట్లాడుతూ ఫైనాన్షియల్ లిటరసీ సిఆర్పిఎస్ అనే 6 రోజుల కార్యక్రమానికి హాజరైన వివిధ మండలాలకు సంబంధించిన మహిళా సంఘాల కార్యకర్తలకు పూర్తిస్థాయిలో ఆర్సెటి శిక్షణ ఇచ్చిందని, దీని ద్వారా మహిళలు ఆర్థిక సాధికారిక పొందుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రాజయ్య, అధ్యాపకులు సూర్య తేజ, జీవన్ నాయక్, మౌనిక, నిఖిత, సంస్థ ప్రతినిధులు సార్తిక, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# మల్లేపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం అక్రమాలపై 11 మందిపై కేసు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి,నీలగిరి వార్త:**

మంథని మండలం మల్లేపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అక్రమాల వ్యవహారా న్ని జిల్లా యంత్రాంగం అత్యంత తీవ్రంగా పరిగణి స్తోందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సివిల్ సప్లైస్ శాఖ తనిఖీ నిక విచారణ లో ట్యాబ్ ఆపరేటర్ నకిలీ ట్రక్ చిట్లు సృష్టించడం, కొను గోలు రికార్డుల్లో అక్ర్న 2,213 బస్తాలు, సుమారు 885.20 క్వింటాళ్లు ధాన్యాన్ని స్వాధీ నం చేసుకున్నటరదర్శకత ను పాటించేలా అన్ని కొనుగో లు కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యల తో పాటు శాఖాపరమై న చర్యలు కూడా తప్పవని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.